జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 84 | హైదరాబాద్, జనవరి 14 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## కొవిడ్ వ్యాక్సినేషన్‌లో తెలంగాణ సరికొత్త రికార్డ్..

### మొదటి డోస్‌ను 100% పూర్తి..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డును క్రియేట్ చేసింది. కోవిడ్ వ్యాక్సినేషన్ మొదటి డోస్‌ను 100 శాతం పూర్తి చేసిన తొలి పెద్ద రాష్ట్రంగా తెలంగాణ రికార్డు నెలకొల్పిందని వైద్యఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు. తన ట్విట్టర్ ఖాతాలో ఈ వివరాలను వెల్లడించారు. వ్యాక్సినేషన్‌లో తెలంగాణ ఇప్పుడు మరో మైలు రాయిని చేరుకున్నదని మంత్రి హరీష్ రావు వెల్లడించారు. రాష్ట్రంలో కోవిడ్ టీకా నేటితో 5 కోట్ల డోసులను అధిగమించిందన్నారు. టీకాల పంపిణీ 5 కోట్ల డోసులు దాటిన సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉండి నిరంతరం

## కోవిడ్ వ్యాప్తి, నివారణా చర్యలపై ..

# సీఎంలతో ప్రధాని వర్చువల్ సమావేశం..

న్యూఢిల్లీ: దేశంలో కేవలం నెల రోజుల వ్యవధిలోనే కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 2 లక్షల దాటడంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కోవిడ్ 19 పరిస్థితులపై ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా వ్యాప్తిని నియంత్రించ డానికి రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ వర్చువల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియ, రాష్ట్రాల ముఖ్య మంత్రులు పాల్గొన్నారు.




కరోనా వ్యాప్తిని నిలువరించేందుకు అన్ని రాష్ట్రాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. అలాగే కేసులు భారీ సంఖ్యలో పెరుగుతున్న నేపథ్యంలో.. అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులు, బెడ్స్, మెడిసిన్స్, ఆక్సీజన్, ఇతర మౌలిక వసతులను సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. (మిగతా 2లో..)

## బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం..

### పట్టాలు తప్పిన12 బోగీలు



పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం సంభవించింది. బికనీర్– గౌహతి ఎక్స్‌ప్రెస్ రైలు డొమోహని వద్ద అదుపుతప్పింది. రైలు పట్టాలు తప్పడంతో పలువురు ప్రయాణికులు బోగీల్లోనే చిక్కుకున్నారు. దీంతో వీరికి తీవ్రగాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. స్థానికుల సహాయంతో క్షత గాత్రులను ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం ఐదుగంటలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. (మిగతా 2లో..)

## కేజ్రీవాల్ వినూత్న ప్రయోగం..

### ప్రజలకే సీఎం అభ్యర్థి ఎంపిక ఛాన్స్..



ఢిల్లీ: ప్రజాభిప్రాయం మేరకే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సీఎం అభ్యర్థిని ప్రకటిస్తానని పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల తర్వాత, ప్రజలు అభ్యర్థిని ఎంచుకోవడానికి ఓ ఫోన్ నంబర్ ను 70748 70748 ప్రారంభించా రు. అనంతరం సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థి ఎంపి కకు పంజాబ్ ప్రజలు తమ ఎంపిక ను తెలియజేయడానికి కాల్/ మెసే జ్ లేదా వాట్సాప్ చేయాలని అన్నా రు. 'పంజాబ్‌లోని 3 కోట్ల మంది ప్రజల నిర్ణయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాము. జనవరి 17 సాయంత్రం 5 గంటలలోపు ప్రజలు తమ ఎంపికను తెలియజేయాలి. ప్రజల ఓటు ద్వారా సీఎం అభ్యర్థిని ఎంపి క చేసే పద్ధతిని ఉపయోగిం చడం ఇదే తొలిసారి' అని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ ఆప్ సీఎం అభ్యర్థిగా భగవంత్‌మాన్‌ను ఎంపిక చేస్తా రని వస్తున్న ఊహాగానలపై కేజ్రీవాల్ క్లారిటీ ఇచ్చారు. 'భగవంత్ మాన్ నాకు అత్యంత ప్రియమైన వ్యక్తి. తలుపులు మూసి నాలుగు గోడల మధ్య ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయవద్దని ఆయనే నాకు సూచించారు. సీఎం ఎంపిక కోసం ప్రజల్లోకి వెళ్లాలన్నది ఆయన ఆలోచనే అని అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

### ఆప్, టీఎంసీ వల్ల బీజేపీయేతర

## ఓట్లలో చీలిక : చిదంబరం



న్యూఢిల్లీ : గోవా శాసన సభ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యేనని, ఆమ్ ఆద్మీ పార్టీ, టీఎంసీ తమ అభ్యర్థులను నిలపడం వల్ల బీజేపీయేతర ఓట్లలో చీలిక వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం అన్నారు. గోవాను గోవావారే పరిపాలించాలని ప్రజలకు చెబుతామని తెలిపారు. బీజేపీకి, ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలను చేర్చుకుని, ఆ పార్టీతో సహా అన్ని ప్రతిపక్షాలతో పొత్తు పెట్టుకుంటామని టీఎంసీ ప్రకటించడంపై ప్రశ్నించినపుడు చిదంబరం నేరుగా (మిగతా 2లో..)

## యాదాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి



యాదాద్రి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో వైకంఠ ఏకాదశి సందర్భంగా గురువారం లక్ష్మీనరసింహస్వామి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కొవిడ్–19 నిబంధనల దృష్ట్యా వైకుంఠనాథుడి అలంకార సేవను భక్తులు బాలాలయ తూర్పు ముఖద్వారం చెంత క్యూలైన్లలో దర్శించుకునేలా అధికారులు ఏర్పాట్లుచేశారు. అర్చక బృందం, వేదపండితుల మంత్రోచ్ఛరణలు.. మంగళ వాయిద్యాలు.. భక్తుల జయజయ ధ్వానాలు.. మహిళల మంగళహారతుల మధ్య స్వామివారి వైకుంఠద్వార దర్శనం ముక్తిప్రదాయంగా భక్తులు పరవశించారు. గజగజ వణికిస్తున్న చలి, మరోవైపు అల్పపీడన ప్రభావంతో వాతావరణం పూర్తిగా చల్లబడినా రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు నృసింహుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



# జైభీమ్

2022 జనవరి 26 న ( 10 am to 7 pm ) PARS అధ్వర్యంలో Makineni Basavapunnaiah Vignan a kendram,, Governorpet , విజయవాడ , AP ,నందు జరిగే 2వ మాక్ అసెంబ్లీ కి హాజరయ్యే RMLA/ RMLC / spl MLA లు అందరూ ఈ దిగువ తెలిలపిన వివరాలు

1-పూర్తి పేరు,
2-అడ్రస్,
3.మీ అసెంబ్లీ నియోజకవర్గం పేరు,
4-సెల్ నెంబర్,
5-రిఫరెన్స్ ఎవరు , సదరు వివరాలను ఈసెల్ నెంబర్ కు 944153247 కు పంపవలసినదిగా కోరు చున్నాము .

ఇట్లు.....
గురజాల.శ్రీనివాసరావు,PARS ట్రెజరర్.
9441503772 కు Whatsapp పంపగలరు....

జైపూలే జై భారత్



# జై భీమ్

## బహుజన రాజ్యాధికారం కోరుకునే మిత్రులందరికీ కూడా మనవి .??

మనకు ప్రతిరోజు సామాజిక సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్యల మీద మనం పోరాడుతూ ఉంటే బహుజన రాజ్యాధికారం కోసం పోరాడే శక్తిని కోల్పోతా..బహుజన రాజ్యాధికారం వస్తే సమస్యలన్నిటికీ పరిష్కారం దొరికింది.అందువల్ల దయచేసి బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి బహుజనుడు, రెండు సంవత్సరాలు బహుజన రాజ్యాధికార మే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని పని చేద్దాం బహుజన రాజ్యాధికారం సాధిద్దాం.. బహుజన సమస్యలను బొంద పెడతాం.. పూలే అంబెడ్కర్ కోరుకున్న సమన్యాయం తీసుకొద్దాం.

జై పూలే జై భీమ్ జై భారత్


## గార్లపాడు గ్రామంలో రైతు బంధు సంబరాలు




బోనకల్, జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల పరిధిలో గార్లపాడు గ్రామంలో రైతుబంధు పథకం ద్వారా 2018 సంవత్సరం నుంచి 2020 వరకు రైతుల ఖాతాల్లో 50 వేల కోట్లు జమ అయిన సందర్బంగా రైతు బంధు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏఈవో బి. శ్రీకాంత్,గ్రామ రైతు బంధు అధ్యక్షులు కేతినేని సత్యనారాయణ, జి. రామారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ఇబ్రహీంపట్నం జనవరి 13ప్రజాపాలన ప్రతినిధి :సద్గురు సాయినాథ్ మందిరము యందు ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఖానాపూర్ నందు ప్రతి గురువారం నవ్య పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన ప్రభువులు..జంగయ్య దంపతులు, మడుపు శ్రీ రమ్య వేణుగోపాల్ రావు ఇతరులు పాల్గొన్నారు.

## యాచారం సరిత పార్థివ దేహానికి నివాళులు



ఇబ్రహీంపట్నం జనవరి 13 ప్రజాపాలన ప్రతినిది గురువార్ం రోజున ఇబ్రహీంపట్నం మండలం పేత్తుల గ్రామంలో యాచారం సరిత అంత్యక్రియలకు హాజరైన రాష్ట్ర బృందం పార్థివ దేహానికి పులమాల వేస్తున్న వారిలో మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గోరేంకల నర్సింహ్మా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య %దీజ% హాస్టల్ వార్డన్ చార్మినార్ జోన్ ఆఫీసర్ పల్లపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపేందర్ దేవరంపల్లి రాజశేఖర్ గౌడ్ జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు మంచాల మండలం నాయకులు బుస్సు పాండురాంగారేడ్డి ఉన్నారు అనంతరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గోరేంకల నర్సింహ్మా మాట్లాడుతూ సరిత మరణం వికలాంగుల సంఘానికి తీరని లోటు అన్ని అమే పాత్ర వికలాంగుల దర్న లో ప్రతి యొక్క కార్యక్రమంలో ఉన్నది అని అంత్యోదయకార్డుల గురించి డబుల్ బేడ్ రూమ్సులు మరియు కల్లేక్టర్ ఆపిస్ దగ్గర దర్న కు ప్రతి యేక్క వికలాంగులను ఐక్యమత్యంతో తీసుకువాచేవారనీ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగంలో మంచి నాయకురాలినీ వికలాంగుల సంఘం కోల్పోయింది అన్నారు.

# సిద్దిపేట నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి

**సిద్దిపేట వాసులకు గుదిబండగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించేనా...?**



సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) : సిద్దిపేట నూతన మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం దేశవ్యాప్తంగా పరిశుభ్రతలో ప్రత్యేక పట్టణంగా గుర్తింపు పొందిందని,కౌన్సిల్ సభ్యుల, అధికారుల, ప్రజల సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేద్దామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల,మున్సిపల్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం వార్డుల వారీగా సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నూతన కమీషనర్ కు అన్ని విభాగాల వారిని సమన్వయ పరిచే బాధ్యత ఎవరో ఒక అధికారి తీసుకోవాల్సింది పోయి మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు ఆ బాధ్యత తీసుకోవడం గమనార్హం. ఇదిలావుండగా సిద్దిపేట పట్టణంలో ప్రతీ వార్డులో సమస్యగా మారిన అండర్ డ్రైనేజీ సమస్యను కొత్త మున్సిపల్ కమీషనర్ అయినా తీర్చే ప్రయత్నం చేస్తారా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఏదేమైనా ఆయనకు సమస్యల స్వాగతం పలుకుతున్నారు సిద్దిపేట ప్రజానీకం.

## క్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలి: వీరయ్య డిమాండ్



ఎర్రుపాలెం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: మండల స్థాయిలో క్రీడా మైదానాలను ఏర్పాటుచేసి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సామినేని రామారావు ప్రాంగణం నందు మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అమరజీవి కామ్రేడ్ సుందరయ్య మెమోరియల్ ట్రోపి ద్వారా డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ఐ, ఐద్వా, సంఘాల ఆధ్వర్యంలో జనవరి 5 నుండి 12 వరకు అన్ని గ్రామాలలో కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు గ్రామాలలో గెలిచిన టీములు మాత్రమే మండల స్థాయి పోటీలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి పోటీలకు వివిధ గ్రామాల నుండి25 టీములు పాల్గొన్నట్లు తెలిపారు. గుంటుపల్లి గోపవరం టీము పై పెగళ్ళపాడు టీము విజయం సాధించినట్లు, మీనవోలు టీము పై జమలాపురం టీము, రేమిడిచర్ల టీం పై ములుగు మాడు టీం, అయ్యవారిగూడెం టీం పై తెల్లపాలెం టీములు విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఎర్రమల వెంకట నారాయణ రెడ్డి, శ్రీ హరి నారాయణ, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరాంజనేయులు, రామిశెట్టి సురేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నంద్రు శ్రీను, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముష్టికుంట్ల గ్రామంలో రైతుబంధు సంక్రాంతి క్రీడా సంబరాలు



బోనకల్, జనవరి 13 ప్రజాపాలన ప్రతినిది: బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతుబంధు, సంక్రాంతి క్రీడా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ బీ జానిభీ , షేక్ హుస్సేన్ , గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు దోప్ప కృష్ణ , టిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి షేక్ రఫీ, టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు బంధం శ్రీనివాస్ రావు , మండల కార్మిక శాఖ అధ్యక్షులు బంధం నాగేశ్వరావు,మండల బిసి సంఘ కార్యదర్శి కోలాటం దోప్ప ప్రసాద్, మండల పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ బాబు,గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ పండగ సీతారాములు,గ్రామ యూత్ అధ్యక్షులు షేక్ జానీ మియా, పి ఈ టి షేక్ ముజాహిద్దీన్ మరియు గ్రామ క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి) నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా వుండేలా దీవించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తిరుపతి వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో పురోగమిస్తోందని ఆయన మీడియాతో చెప్పారు. గురువారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే తిరుమల తిరుపతి చేరుకొని ఉత్తర ద్వారా దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమస్య తీరిపోవాలని, మామూలు పరిస్థితులు ఏర్పడాలని, సాధారణ పరిస్థితుల కలిగేలా దైవం చూడాలని వెంకన్నను కోరుకున్నట్లు చెప్పారు. తెలంగాణలో యాదాద్రి దివ్యక్షేత్రం కూడా తెలంగాణ తిరుపతిగా కీర్తికెక్కాలని, భక్తులకు కొంగు బంగారం కావాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, అరవింద్ రెడ్డి తదితరులున్నారు.

## రామన్నపాలెంలో ఎం ఎస్ ఎఫ్ కమిటీ ఎన్నిక.....



ఎర్రుపాలెం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: ఫిబ్రవరి 12 హైదరాబాదులో జరగబోయే మాదిగ విద్యార్థుల సింహగర్జన సభకు కదిలిరా ఓ మాదిగ విద్యార్థి కదలిరా కూరపాటి సునీల్ మాదిగ. మాదిగల భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమించే మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో నూతన ఎం ఎస్ ఎఫ్ గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ నాయకులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ మాదిగ మాట్లాడుతూ 27 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం చదువుకున్న చదువుకుంటున్న మాదిగ విద్యార్థుల భవిష్యత్తు కొరకే అని ఇంతగా మన భవిష్యత్తు కొరకు మందకృష్ణ మాదిగ శ్రమిస్తుంటే ఆశ్రమలో మనము కొంత భాగస్వాములు కావాలని ప్రతి మాదిగ బిడ్డ ఉద్యమ జెండాను భుజాలు ఎత్తు కోవాలని ఉద్యమంలో భాగస్వాములు కావాలని వర్గీకరణ ద్వారానే మాదిగ విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని మాట్లాడారు. అనంతరం జరిగిన సభలో గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బొబ్బిలి పాటి బాబురావు మాదిగ పాల్గొన్నారు. రామన్నపాలెం ఎం ఎస్ ఎఫ్ గ్రామ కమిటీ గ్రామ ఎంఎస్ఎఫ్ అధ్యక్షునిగా బొబ్బిలిపాటి రాజా మాదిగ, ఉపాధ్యక్షునిగా నందిగం సందీప్ మాదిగను , ప్రధాన కార్యదర్శి బి అశోక్, కార్యదర్శిగా బి సురేందర్, సహాయ కార్యదర్శిగా మేశపోగు భరత్ మాదిగ, కోశాధికారిగా. బీ టాగూర్ , కార్యవర్గ సభ్యులుగా బొబ్బిలిపాటి సురేష్ మాదిగ, బి. విజయ్ మాదిగ, బి వినయ్ కుమార్ మాదిగ, బి శివాజీ మాదిగ. పి సతీష్ మాదిగ, బి .సంపత్ మాదిగ, పొట్ట పింజర శ్రీనివాస్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనగాలి గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద రాజరత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంలతో ప్రధాని వర్చువల్ సమావేశం..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. యుక్త వయస్కుల వారికి కూడా వ్యాక్సిన్ వేగంగా వేయాలని దిశానిర్దేశం చేశారు ప్రధాని రేంద్ర మోదీ. వ్యాక్సినేషన్‌లో ఏపీ టాప్.. ఇదిలాఉంటే.. ఈ వర్చువల్ సమావేశంలో దేశంలో కోవిడ్‌విస్తరణ పరిస్థితులను కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజంటేషన్‌ద్వారా వివరించింది. 15-18 ఏళ్ల మధ్య వయస్సు వారికి అధికంగా వ్యాక్సిన్లు వేసిన రాష్ట్రాల్లో ఏపీ టాప్‌లోని నిలిచిందని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. మొదటి డోస్ 100శాతం పూర్తిచేసిన రాష్ట్రాల్లో ఏపీ ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

## ఆప్, టీఎంసీ వల్ల బీజేపీయేతర ఓట్లలో చీలిక : చిదంబరం

(మొదటి పేజీ తరువాయి)

స్పందించేందుకు నిరాకరించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను టీఎంసీ ఆకర్షించడం తమను తీవ్ర విస్మయానికి గురి చేసిందన్నారు. గ్రామ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ నేతలను సైతం టీఎంసీ చేర్చుకుంటోందన్నారు. గోవాలోని అన్ని శాసన సభ నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని టీఎంసీ మొదట్లో ప్రకటించిందని, అప్పట్లో ఆ పార్టీ దూకుడు చూస్తే అందుకు అనుగుణంగానే ఉండేదన్నారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ సహా, ప్రతిపక్షాలతో పొత్తు పెట్టుకుంటామని చెప్పిందని అన్నారు. టీఎంసీ ఆకాంక్షల గురించి కాంగ్రెస్ నాయకత్వానికి తెలుసునని, స్పందిస్తుందని తాను భావిస్తున్నానని చెప్పారు. దీనిపై ఏఐసీసీ తనకు అధికారికంగా ఎటువంటి సూచనలు, సలహాలు ఇవ్వలేదన్నారు. టీఎంసీ గోవా ఇన్‌ఛార్జి మహువా మొయిత్ర ఇటీవల ఇచ్చిన ట్వీట్ ప్రతిపక్షాల ఐక్యతపై ఊహాగానాలకు బీజం వేసింది. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలతో టీఎంసీ మహా కూటమి ఏర్పాటవుతుందనే ప్రచారం జరుగుతోంది. అయితే ఏఐసీసీ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ సోమవారం ఇచ్చిన ట్వీట్‌లో ఈ ప్రచారానికి తెర దించారు. సోమవారం జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ టీఎంసీ, కాంగ్రెస్ కూటమి ఏర్పాటు అవకాశాల గురించి చర్చించినట్లు ప్రచారమవుతున్న వదంతులు పూర్తిగా నిరాధారం, అవాస్తవం అని తెలిపారు.

## బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం జరిగే సమయంలో ట్రైన్ 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. కాగా, రైలు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. .. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీతో మాట్లాడారు. రైలు ప్రమాదంపై మమత విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రైలు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా, మరో 20 మంది గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు 5 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి ఒక లక్ష చొప్పున తక్షణ సహాయంగా రైల్వే అధికారులు ప్రకటించారు. కాగా, రైలు ప్రమాదంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి స్పందించారు. శుక్రవారం ప్రమాద స్థలాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

## కొవిడ్ వ్యాక్సినేషన్‌లో తెలంగాణ సరికొత్త రికార్డ్..

(మొదటి పేజీ తరువాయి)

వ్యాక్సినేషన్‌లో కృషి చేస్తున్న వైద్యసిబ్బందితోపాటు పంచాయతీ, మున్సిపల్, ఇతర శాఖల సిబ్బందిని అభినందించారు మంత్రి హరీష్ రావు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ రెండు డోసుల వాక్సినేషన్ తప్పనిసరిగా పూర్తి చేసుకొని, మీ కుటుంబాన్ని, సమాజాన్ని కరోనా నుండి సంరక్షించుకోవాలని మంత్రి హరీష్ రావు తన ట్విట్టర్‌లో సూచించారు. రాష్ట్రంలో కొవిడ్ టీకాల పంపిణీ 5 కోట్ల డోసులు పూర్తయింది. వైద్యసిబ్బంది కేవలం 35 రోజుల్లోనే కోటి టీకాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో గురువారం నాటికి మొదటి డోస్ 2.93 కోట్లు, రెండో డోస్ 2.06 కోట్లు, ప్రికాషన్ డోస్ లేదా బూస్టర్ డోస్ 1.13 లక్షల డోసులు పంపిణీ చేశారు. 15-17 ఏండ్ల వారికి 8.67 లక్షల డోసులు (47%) వేశారు. మొదటిడోస్ లక్ష్యానికి మించి దాదాపు 103 శాతం మందికి పంపిణీ చేయగా, రెండో డోస్ 74 శాతం మందికి వేశారు.

## యువజన సమస్యలపై ఉద్యమించాలి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 12 (ప్రజాపాలన) : యువజన సమస్యలపై, ప్రజాకవి వాగ్గేయ కారుడు జయరాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నూతన 2022 క్యాలెండర్ ను జయరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ నిరంతరం యువజన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని, తెలంగాణ రాష్ట్రము లో యువకులకు ఒక దిక్సూచిగా నిలిచిన సంఘం డివైఎఫ్ఐ ఉన్నారు. అనేక సమస్యలతో నిరుద్యోగ యువకులు ఉపాధి ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఉద్యోగాలు కల్పించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం లేదని, నిరుద్యోగులు ఉపాధి లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ తరుణంలో ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,తోడుగా యువజన సంఘం డివైఎఫ్ఐ యువజన సమస్యలపై ఉద్యమించాలన్నారు. అనంతరం 2022 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రమేష్, ఎడిటర్ భూపతి వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్, జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, కెవిపిఎస్, డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బహుజన రాజ్యం రావాలంటే గ్రామ గ్రామాన కమిటీలు వెయ్యాలి.. బహుజన రాజ్యం తేవాలి

ఇబ్రహీంపట్నం జనవరి 13 ప్రజాపాలన ప్రతినిది :గురువారం రోజు న బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో అసెంబ్లీ సమీక్షా సమావేశం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గ్యార జగన్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కమిటీ, 4 మండలాలు, 4 మున్సిపాలిటీ, సెక్టారు కమిటీ ల పని రిపోర్ట్ లు, కమిటీ రిపోర్టులపై చర్చించి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇంచార్జ్ పల్లాటి రాములు, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ధార యాదగిరి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోళ్ల గణేష్ ముదిరాజ్, కోశాధికారి కంబాలపల్లి శాంత, కన్వీనర్ మంతపురం లోకేష్, కవాడపు శంకర్ రెడ్డి , కొండ్రు రఘుపతి, మండల కన్వీనర్లు, గుండె శ్రీనివాస్, సింగారం సుధాకర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు నల్ల పరమేష్, సెక్టార్ అధ్యక్షులు ముప్పిడి సురేష్, కట్టెల ప్రవీణ్ కుమార్, గోరటి జగదీష్, గ్యార మహేష్ పాల్గొన్నారు.

## అకాల వర్షం..తడిసిన ధాన్యం



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి : మధిర నియోజకవర్గంలో పలు చోట్ల కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టం మిగిల్చింది. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునే సమయానికి అకాల వర్షం కురవడంతో మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన ధాన్యం, అక్కడే ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మకానికి తెచ్చిన ధాన్యం తడిసిపోయింది.ఒక్కసారిగా వర్షం పడడంతో సమయానికి టార్పాలిన్ పట్టాలు రైతులు సమకూర్చుకోలేక ధాన్యం రాశులపై కప్పలేకపోయారు.దీనితో ధాన్యం తడిసిపోయింది. ధాన్యం తడిసి పోయినందున ప్రభుత్వం పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## సంక్రాంతి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి: జిల్లా ఎస్పి కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి ఐపిఎస్ జిల్లా సిబ్బంది, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు రేపు భోగి, సంక్రాంతి, కనుమ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఎస్పి తెలియజేస్తూ ప్రజలు పండగను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతలకు ఉల్లంగించరాదని, జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ సహకరించాలని, అధేవిధంగా ఒమిక్రోన్ కూడా ఎక్కువగా వ్యాపిస్తున్న కారణంగా కోవిడ్ నిబంధనలు కూడా పాటించాలని పోలీసు వారికి సహకరించాలని తెలియజేయడం జరిగింది.

## ప్రతి పోలీసు అధికారి బూస్టర్ డోసు వేసుకోవాలి: జిల్లా ఎస్పి కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజాపాలన : ప్రతి పోలీసు అధికారి బూస్టర్ డోస్ టీకా వేయించుకోవాలని జిల్లాఎస్పీ ఎన్. కోటిరెడ్డి ఐపిఎస్ సూచించారు. గురువారం వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నందు సిబ్బందికి కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా బూస్టర్ డోస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పి ఎంఏ రషీద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లాలోని ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్నటువంటి ప్రతి పోలీసు అధికారి ఖచ్చితంగా బూస్టర్ డోస్ వేసుకొని కోవిడ్ బారిన పడకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు.రెండవ డోసు వేయించుకొని 9 నెలలు పూర్తి అయిన ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది ఈ బూస్టర్ డోస్ వేసుకోవాలి అన్నారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అజాగ్రత్త, నిర్లక్ష్యం వంటివి ప్రాణాంతకం అవుతాయన్న వాస్తవాన్ని గుర్తించి స్వీయ క్రమశిక్షణతో కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలిపారు. కోవిడ్ వలన గతంలో జరిగిన కష్టనష్టాలను గుర్తు చేసుకుని, మరోసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రజలంతా అప్రమత్తతతో ఉంటేనే విపత్తును ఎదుర్కొనగలమని ఎస్పీ పేర్కొన్నారు. మాస్క్, భౌతిక దూరం, చేతులు శుభ్రపరుచుకోవడం, ప్రజలు అనవసరంగా బయటకు రాకుండా,గుంపులుగా ఉండకుండా మన సమాజాన్ని కాపాడుకునేందుకు బాధ్యతాయుతంగా నడుచుకుందామని అన్నారు. ఈరోజు వికారాబాద్ జిల్లా డిపిఓ ఆఫీసు నందు నిర్వహించిన బూస్టర్ డోస్ వాక్సిన్ క్యాంప్ లో జిల్లా సిబ్బంది భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అదేవిదంగా జిల్లాలోలి ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బంది అంధరు తమతమ పరిదిలో ఉన్న హాస్పిటల్ లలో బూస్టర్ డోస్ వాక్సిన్ వేసుకోవడం జరిగింది. ఈరోజు జిల్లా మొత్తం లో సుమారుగా 50%కు పైగా బూస్టర్ డోస్ వాక్సిన్ వేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది. అదేవిదంగా జిల్లా ఎస్పి గారు మిగితా సిబ్బంది అందరికీ కూడా ఈ రెండు లేదా మూడు రోజులలో పూర్తిచేస్తామని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వినోద్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ పిహెచ్ సి రామయ్యగూడ, ఏ ఆర్ డి.ఎస్.పి. సత్యనారాయణ గారు, ఎస్‌బి ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, కలెక్టర్ రవి



జగిత్యాల, జనవరి, 13 (ప్రజాపాలన ప్రతినిధి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి దంపతులు కొప్పుల ఈశ్వర్ స్నేహలత, జడ్పీ చైర్పర్సన్ దంపతులు దావ వసంత సురేష్, కలెక్టర్ రవి నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జడ్పీటీసీ సభ్యులు అరుణ, సుధారాణి ధర్మపురి మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ కౌన్సిలర్లు నాయకులు టెంపుల్ ఈవో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఆకుల యాదగిరి



ఇబ్రహీంపట్నం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి : సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజక వర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు రావడంతో రైతన్నలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా కరొన థర్డవే విజృంభిస్తు%శీ%ది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ డిస్టెన్స్ పాటిస్తూ సంక్రాంతి పండుగలో భాగంగా అందరు బాగుండాలని మత్తును వీడి ఈ పండుగ సందర్భంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని మహిళలు లు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడపడుచులు అత్తగారి ఇంటి నుండి అమ్మ గారి రింటికి వెళ్తారు. ముగ్గులు వేసి రంగులతో అలంకరించి ఇంటి ముందు గంగిరెద్దులు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తారు సంక్రాంతి వాతావరణం చాలా చక్కటి నైపుణ్యతను కనబరుస్తారు అని ఆయన తెలిపారు.

## ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు



యాదాద్రి భువనగిరి జిల్లా 12 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: స్త్రీలపై అణిచివేతకు వ్యతిరేకంగా 'లడ్కీ హూ లడ్ సక్తీ హూ' అని గళం విప్పి మహిళా లోకాన్ని మేల్కొల్పుతూ పోరాటం చేస్తున్న ప్రియాంక గాంధీకి జన్మదిన వేడుకలను ఆలేరు లో ఘనంగా నిర్వహించారు. 50 వసంతాలు పూర్తి చేసుకున్న ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రియాంక గాంధీ వాద్రా 12 జనవరి 1972 లో జన్మించారు. ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఒకరికొకరు కేక్ ను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ఒక భారతీయ రాజకీయవేత్త మరియు ఉత్తరప్రదేశ్‌కు బాధ్యత వహించే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శి అని అన్నారు. తన తండ్రి పేరున నడిపే రాజీవ్ గాంధీ ఫౌండేషన్ కు ఆమె ట్రస్టీ కూడా అని తెలియజేశారు. ప్రియాంక గాంధీ తన పాఠశాల విద్యను మోడరన్ స్కూల్ (న్యూఢిల్లీ)లో మరియు కాన్వెంట్ ఆఫ్ జీసస్ అండ్ మేరీ, ఢిల్లీలో చదివారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని జీసస్ అండ్ మేరీ కాలేజ్ నుండి సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీని పొందారు తరువాత 2010 లో బౌద్ధ అధ్యయనాలలో మాస్టర్స్ డిగ్రీని కూడా పొందారు. జనవరి 23, 2019న, ప్రియాంక గాంధీ అధికారికంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు, ఉత్తరప్రదేశ్ యొక్క తూర్పు భాగానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆమె 11 సెప్టెంబర్ 2020 న మొత్తం ఉత్తరప్రదేశ్‌కు ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. అక్టోబర్ 2021లో పోలీసు కస్టడీలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులను కలవడానికి ఆమె ఆగ్రాకు వెళుతుండగా, సమావేశాలపై నిషేధాన్ని విధించిన రాష్ట్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహణ



బోనకల్, జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం లో సంక్రాంతి పండుగ సందర్భంగా అటలు పోటిలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ బాగం శ్రీను వానరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాగం శ్రీను వాసరావు మాట్లాడుతూ మహిళలకు పండుగ రోజున ముగ్గులు పోటీలు మరియు కుర్చీల అటలు, రన్నింగ్ పోటీలు ఉంటాయని,అలాగే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఉంటాయని, ఈ పోటీలో పాల్గొన్న వారికి గ్రామ పంచాయితీ మరియు గ్రామ ప్రజల సహకారం తో ఆటల పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మూడు రోజుల ఆటల పోటీల్లో ప్రజలు కరోనా నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో డి సి సి బి సభ్యులు కావురి శంకర్రావు, గ్రామ పేద్దలు కావురి జనార్ధనరావు, గుడిమళ్ళ కోండయ్య, కావురి మధుసుదనారావు, బాగం సాయి ప్రసాద్, బాగం రాకేష్ ( ఎన్ఆర్ఐ) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివేకానందుడు ఒక హిందూ యోగి, విశ్వగురువు: బీపీ నాయక్



బోనకల్, జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో వివేకానంద స్వామి 159వ జయంతి వేడుకలు యువతరం ఫౌండేషన్- నాయక్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నేత బి వి నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివేకానందుడు కీర్తి ప్రతిష్టల గురించి మేధాసంపత్తి, ప్రసంగాల గురించి, వివేకానందుడు మనకోసం వదిలివెళ్లిన జ్ఞాన గ్రంథాల గురించి, భారతీయ సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన తత్వాన్ని యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువతరం ఫౌండేషన్ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి సభ్యులు రమేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్ సేవన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిగ్‌బాస్ సేవన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దీప నర్సిములు ప్రారంభించారు మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంచుతాయని మానసికోల్లాసం కూడా పెంచుతాయని అన్నారు క్రీడల్లో పాల్గొనే వారు చివరికి పోరాడుతానని గెలుపు సాధించే వరకు పోరాడి ను అందుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాండు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు నయుం టిఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ డాక్టర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్న మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేకల రమేష్



ఎర్రుపాలెం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామం లో కంటు కృష్ణ గురుస్వామి ఇరుముడి కార్యక్రమంలొ పాల్గొన్న ఎర్రుపాలెం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకల రమేష్. మేకల రమేష్ మాట్లాడుతూ ఇరుముడి కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు స్వర్ణ నాగేశ్వరరావు, మరియు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యం

### ప్రధానకార్యదర్శిగా పెరుగు మల్లికార్జున్



మంచిర్యాల బ్యూరో, జనవరి13, ప్రజాపాలన : తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యం గా కార్యకలాపాలు విస్తృతం చేయడం జరుగుతుందని ఆ సంఘం ప్రధానకార్యదర్శి పెరుగు మల్లికార్జున్ తెలిపారు. గురువారం ప్రజాపాలన తో మాట్లాడారు. తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటుకల్పించిన వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో మన తెలంగాణ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని , కొన్ని యాదృచ్ఛికంగా జరుగుతే మరికొన్ని ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదాకు గురై ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారికి తమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడి అదేశాలతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, మరిన్ని చేపడుతామని తెలిపారు. రాష్ట్ర కమిటీ లో మరింత బాద్యత పెరిగిందని అందరినీ సమన్వయం చేసుకుంటూ సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని తెలిపారు.




ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 14, జనవరి 2022

# ఇదో సాంస్కృతిక విధ్వంసం!

ఇంటర్నెట్, యూట్యూబ్, ఓటీటీల కాలంలో ప్రపంచవ్యాప్తంగా దృశ్య మాధ్యమం సరికొత్త రూపాల్ని సంతరించుకుంటున్నది. కానీ మన కేంద్ర ప్రభుత్వం మాత్రం చరిత్రాత్మకమైన, ప్రతిష్ఠాత్మకమైన పలు ప్రభుత్వ సినిమా సంస్థల్ని విలీనంచేసే పనిలో పడింది. విలీనం పేర వాటిని నిర్వీర్యం చేసి భవిష్యత్తులో ప్రైవేటు కార్పొరేషన్లకు అప్పగించే పనిలో నిమగ్నమైంది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పలు దశాబ్దాల క్రితం ఎంతో దూరదృష్టితో నాటి ప్రభుత్వాలు పలు జాతీయ సినిమా సంస్థల్ని ఏర్పాటు చేశాయి. భారతీయ సంస్కృతిని, వారసత్వాన్ని దృశ్యమాధ్యమంలో నిర్మించి, పెంచి పోషించి, రక్షించి, ప్రదర్శించే లక్ష్యంతో ఆ సంస్థలు ఊపిరి పోసుకున్నాయి. నెహ్రూ పాలనలోనే ఎస్కె పాటిల్ నేతృత్వంలో ఓ కమిటీ వేసి ఆ కమిటీ సిఫార్సుల మేరకు అప్పటి ప్రభుత్వం సినిమాను కళగానూ, దృశ్య సాంస్కృతిక చరిత్రగానూ భావిస్తూ ఆ స్వతంత్ర సంస్థల్ని ఏర్పాటు చేసింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయ సినిమాకు పేరు ప్రతిష్ఠల్ని తెచ్చే ఎన్నో సినిమాల్ని రూపొందించే కృషిని చేపట్టింది. కానీ ఇవ్వాళ ప్రభుత్వం వాటిని దక్షత, ఆర్థిక స్వావలంబనల పేర విలీనం చేయడం మొదలుపెట్టింది. భారతీయత, సంస్కృతి అని అస్తమానూ మాట్లాడే పాలకులు భారతీయ చరిత్రనూ, వారసత్వాన్నీ దృశ్య మాధ్యమంలో నిక్షిప్తం చేసే సంస్థల్ని నిర్వీర్యం చేసే పనికి పూనుకున్నారు. భిన్న లక్ష్యాలతో భిన్న పరిధులలో పని చేస్తున్న సంస్థలను ఒంటి స్తంభం కిందికి తెచ్చి కేంద్రీకరించడం వలన అవి వాటి మౌలిక రూపాల్ని, తమ అసలైన లక్ష్యాల్ని వదిలేసే పరిస్థితి రానున్నది. ఇప్పటికే ఫిలిమ్ సెన్సార్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను రద్దు చేసిన ప్రభుత్వం చిల్డ్రన్ ఫిలిమ్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫిలిమ్ ఫెస్టివల్ డైరెక్టరేట్, ఫిలిమ్స్ డివిజన్, నేషనల్ ఫిలిం ఆర్కైవ్‌లను మూకుమ్మడిగా నేషనల్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో విలీనం చేసే పని ఆరంభించింది. ఈ మేరకు మొదటి అడుగుగా ఫిలిమ్ సెన్సార్ బోర్డ్ సీఈఓ రవీందర్ భాకర్‌ను చిల్డ్రన్ ఫిలిమ్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫిలిమ్స్ డివిజన్, నేషనల్ ఫిలిమ్ ఆర్కైవ్స్, నేషనల్ ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ల అధికారిగా నియమించింది. దీంతో ముంబైలో ఉన్న ఈ సంస్థలన్నీ ఒక రైల్వే స్టోర్స్ సర్వీస్ అధికారి ఆధీనంలోకి వచ్చేసినట్టయింది. కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అంతకుముందు బిమల్ జుల్కే ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి ఈ సంస్థల పని తీరును పరిశీలించి సూచనలు చేయమని ఆదేశించింది. దాంతో ఈ కమిటీ పలు సమావేశాలు నిర్వహించింది. కానీ ఏ సినిమా వాళ్ళను, నిర్మాతలను, నటీనటులను, రచయితలను సంప్రదించకుండానే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అందులో ఏముందో ఇప్పటికీ బయటి ప్రపంచానికి తెలీదు. పార్లమెంటులో పెట్టలేదు కానీ సినీ సంస్థల్లో మార్పులు మాత్రం ఆరంభమయ్యాయి. నిజానికి ఫిలిమ్స్ డివిజన్ స్వాతంత్రం వచ్చిన ఏడాదికే 1948లోనే ఏర్పాటయింది. ప్రజల ఉపయోగార్థం చిన్న సినిమాలు తీయడం, ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి విద్య, వైద్యం లాంటి పలు అంశాలపైన డాక్యుమెంటరీ సినిమాలు నిర్మించడంలాంటివి ఫిలిమ్స్ డివిజన్ చేయాల్సిన పనులుగా నిర్దేశించారు. అంతేకాకుండా జాతీయ ప్రాముఖ్యం కలిగిన అనేక సందర్భాలనీ, సమావేశాలనీ సెల్యులాయిడ్‌పై చిత్రించి భద్రపరచడం కూడా దాని కర్తవ్యాలుగా నిర్దేశించారు. ఆ క్రమంలో ఫిలిమ్స్ డివిజన్ అనేక డాక్యుమెంటరీలతో భారతీయ చరిత్ర సంస్కృతుల్ని చిత్రబద్ధం చేసిందనే చెప్పాలి. కొంతమేర ఆ డాక్యుమెంటరీలు ఇవ్వాళ మన చరిత్ర వారసత్వాలను కదిలే బొమ్మల్లో నిలిపాయనే చెప్పాలి. చిల్డ్రన్ ఫిలిమ్ సొసైటీ ఆఫ్ ఇండియా 1955లో ఏర్పాటయింది. బాలల కోసం ప్రత్యేకంగా సినిమాల్ని నిర్మించడం, ప్రదర్శించడం, పంపిణీ చేయడంతో పాటు అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు నిర్వహించడం దాని ప్రధాన బాధ్యతగా నిర్దేశించారు. ఈ మేరకు ఆ సంస్థ పిల్లల సినిమాలు రూపొందిస్తూనే, హైదరాబాద్ నగరం శాశ్వత కేంద్రంగా చిత్రోత్సవాల్ని నిర్వహిస్తున్నది. ఇక నేషనల్ ఫిలిం ఆర్కైవ్స్ 1964లో ఏర్పాటైంది. ఆ సంస్థ ప్రధాన బాధ్యత సినిమాల పరిరక్షణ, భద్రపరచడం, డిజిటైజేషన్. పీ.కే.నాయర్ లాంటి వారి నేతృత్వంలో ఆర్కైవ్స్ గొప్ప కృషి చేసింది. అంతర్జాతీయంగా దానికి గొప్ప పేరుంది. అనేక అపురూప సినిమాలు పుణె ఆర్కైవ్స్‌లో వున్నాయి. ఇక పుణెలోనూ, కోల్‌కతాలోనూ ఉన్న ఫిలిం ఇనిస్టిట్యూట్‌లు ఎంతోమంది ప్రతిభావంతులైన దర్శకులని నటీనటుల్ని సినీ సాంకేతిక నిపుణుల్ని దేశానికి అందించాయి. ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థల్ని మరింత బలోపేతం చేయాల్సిన సందర్భంలో వాటిని వ్యాపార సంస్థ లాంటిదైన ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం అర్థంలేని మాట. వివిధ సంస్థల్ని కేంద్రీకరించి ఒకే గొడుగు కిందికి తేవడం వల్ల వాటి ఉనికికే ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. ఆ సంస్థలు స్వతంత్రంగా ఉండి సినిమా వృత్తి నైపుణ్యం కలిగిన వాళ్ళ నేతృత్వంలో పని చేసినట్టయితే మరింత ప్రతిభావంతంగా పనిచేసే అవకాశం ఉంది. ఆ సంస్థలకు సృజనాత్మక స్వేచ్ఛ ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తే మరెన్నో గొప్ప ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే ఆధునిక సాంకేతికతల అభివృద్ధి నేపథ్యంలో ఇలాంటి సాంస్కృతిక సంస్థలలో పరిశోధన, సేకరణ, పరిరక్షణ విస్తృతంగా జరగాల్సిన అవసరం ఉంది. అది కూడా దీర్ఘకాలం జరగాలి. తత్ఫలితంగానే భారతీయ చరిత్ర సంస్కృతి, వారసత్వం పది కాలాలపాటు భద్రంగా నిక్షిప్తమై ఉంటుంది. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంటుంది. అయితే ఈ సంస్థల్లో అంతగా పని జరగడం లేదని, అలసత్వం నెలకొన్నదని, ఒకే పనిని పలు సంస్థలు నిర్వహిస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు ఒక వాదనను తెస్తున్నాయి. కుక్కను చంపాలని అనుకున్నప్పుడు దానికి మొదట పిచ్చిది అనే ముద్ర వేయాలనే నానుడి ఉంది. ఈ వాదన కూడా అట్లాగే ఉంది. ఇంకో మాటలో చెప్పాలంటే-ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగులబెట్టడం లాంటిదే ఈ చర్య. అంతేకాదు ప్రభుత్వాలు అన్ని సంస్థల్ని పెట్టుబడులు లాభాలు అన్న దృష్టితో చూడడం సరైనది కాదు. కొన్ని సంస్థలు ప్రజా సంక్షేమం కోసం, భవిష్యత్తు అవసరాల కోసం పనిచేస్తాయి. అది మరిచిపోయి కేవలం గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సంస్థలు అన్న కారణంతో వాటిని విలీనం చేయటమో రద్దు చేయటమో సరికాదు. ప్రధానంగా సినిమా వ్యాపార రంగం కనుక ఈ సంస్థలు కూడా లాభాలు తేవాలనుకుంటే అది కూడా సాధ్యమే. ఇప్పటివరకు చిల్డ్రన్ ఫిలిమ్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఫిలిమ్స్ డివిజన్, నేషనల్ ఫిలిం ఆర్కైవ్స్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లాంటి సంస్థలు ఇన్ని దశాబ్దాలుగా నిర్మించి భద్రపరిచిన సినిమాల్నీ, డాక్యుమెంటరీలను, ఇతర స్టిల్ ఇమేజెస్, మూవింగ్ ఇమేజెస్‌ని డిజిటైజ్ చేయడం ద్వారా లాభాల్ని ఆర్జించవచ్చు. అంతేకాదు ప్రభుత్వమే స్వంతంగా ఓటీటీలను ప్రారంభించి కొత్త ఆదాయ వనరుల్ని సృష్టించవచ్చు. ఇప్పటివరకు ఆయా భారతీయ సినిమా సంస్థలు నిర్మించిన కంటెంట్ తక్కువదేమీ కాదు. సరైన సృజనకారుల చేతుల్లో ఆయా సంస్థల్ని పెట్టి, మౌలిక పెట్టుబడిని సమకూర్చగలిగితే గొప్ప ఫలితాలను సాధించడం అసాధ్యమేమీ కాదు. కానీ ప్రభుత్వం అట్లా ఆలోచించకుండా కేంద్రీకరించడం అన్న మిషతో క్రమంగా ప్రైవేటీకరించడం వైపే సాగితే భారతీయ సినిమా వారసత్వ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ప్రభుత్వ చర్యలు ఇట్లాగే విలీనమో, రద్దో అన్నట్టుగా సాగితే ఇవ్వాళ సినిమా సంస్థలకు పట్టిన గతే రేపు లాభ రహితమైన, వ్యాపార రహితమైన సాహిత్య అకాడెమీ, సంగీత నాటక అకాడెమీ లాంటి కళా సాంస్కృతిక సంస్థలకూ పడుతుంది. కవులూ, కళాకారులూ, సినిమా సృజనకారులూ మౌనంవీడి స్పందించకపోతే ఫిలిమ్ సంస్థలతో పాటు అకాడెమీలు కూడా రద్దు కావడమో ప్రైవేటు కార్పొరేషన్ల పాలబడడమో తప్పదు. 'చెరువుల నీళ్ళు చెరువెనుక పడ్డంక ఎవరెంత ఏడ్చినా' ఫలితం ఉండదు గాక ఉండదు.

# అనుకున్నదొకటీ అయ్యింది ఒకటీ.. బోల్తా కొట్టిందిలే అమెరికా రాబందు...!




ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా సభ్యత్వం పొంది (2001) రెండు దశాబ్దాలు గడిచింది. ఈ కాలంలో జరిగిన పరిణామాలు, పర్యవసానాలేమిటి అనే సింహావలోకనం జరుగుతోంది. చైనా సంస్కరణలకు నాలుగు దశాబ్దాలు దాటాయి. సోషలిస్టు బాటను వదలి ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తున్నదని చెప్పేవారు కొందరు మనకు తారసపడతారు. తమవైన లక్షణాలు కలిగిన సోషలిస్టు సమాజ నిర్మాణం అని చైనా చెబుతోంది. నిజంగా పెట్టుబడిదారీ బాటనేపడితే మిగతా దేశాలు ఎదుర్కొన్న స్వభావసిద్ధ సంక్షోభాలకు దూరంగా ఎలా ఉండగలిగింది? అమెరికా, ఇతర సామ్రాజ్యవాదులు అందరూ ఒక్కటై ఎందుకు కత్తులు దూస్తున్నారు? ఏ మార్కెట్లను పంచుకొనే దగ్గర విభేధాలు తలెత్తినట్లు? ఇవన్నీ ఆలోచించాల్సిన, తర్కించాల్సిన అంశాలు. చైనా మిగతా దేశాలు ప్రత్యేకించి అమెరికాతో ముడిపడిన కొన్ని అంశాలను చూద్దాం. ఇతర దేశాల ఉత్పత్తులను కాపీ కొట్టి స్వల్ప మార్పులను చేసి స్వంత నవకల్పనలుగా చెప్పుకొంటోంది అన్నది చైనాపై ఒక ప్రధాన ఆరోపణ. పదిహేను లక్షల సంవత్సరాల క్రితం నుంచి కొనదేలిన రాతి ముక్కలను గొడ్డళ్లుగా వినియోగించటం ప్రారంభించగా, పిడితో ఉన్న గొడ్డలి క్రీస్తుపూర్వం ఆరు వేల సంవత్సరాల నుంచి ఉనికి లోకి వచ్చింది. ఇప్పుడు ఎన్నిరకాల గొడ్డళ్లు, పిడులు ఉన్నాయో తెలిసిందే. ఎవరిని ఎవరు కాపీ కొట్టినట్లు? చైనాలో కొత్తగా కనుగొన్నవేమీ లేవా? చైనీయులు కాపీ గొట్టటం తప్ప మరేమీ చేయటం లేదని అమెరికా అధికారులు, కొందరు మేధావులు చెబుతుండగానే వారి ఊహకు అందని రీతిలో చైనాలో నవకల్పనలు జరుగుతున్నాయి. తన అవసరాలకు అనుగుణంగా చైనా వాటిని మార్చుకుంటోంది. సీ జిన్‌పింగ్ అధికారానికి వచ్చిన తొలి రోజుల్లోనే చైనా లక్షణాలతో కూడిన స్వతంత్ర నవకల్పనలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. దానికి అనుగుణంగానే పెద్ద మొత్తాలలో పరిశోధన-అభివృద్ధికి నిధులు కేటాయించారు, 2030 వరకు ఒక కార్యాచరణను కూడా రూపొందించారు. పది సంవత్సరాల క్రితం ప్రపంచ నవకల్పన సూచికలో 43వ స్థానంలో ఉన్న చైనా...2020లో 14వ స్థానంలో ఉంది. జిన్‌పింగ్ అధికారానికి రాక ముందు కూడా శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. 'ఉరు చాట్' పేరుతో ఉన్న యాప్ నేడు చైనా జన జీవితాలతో విడదీయరానిదిగా ఉంది. ఆహార ఆర్డర్ల మొదలు బిల్లుల చెల్లింపు, చివరికి విడాకులు, వీసా దరఖాస్తులను కూడా దాని ద్వారా పంపవచ్చంటే పట్టణ-గ్రామీణ తేడాల్లేకుండా అందరికీ అందుబాటు లోకి వచ్చిన యాప్ మరొకటి ప్రపంచంలో లేదంటే అతిశయోక్తి కాదు. 2019లో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం మూడు నెలల కాలంలో 95 శాతం మంది ఒకసారైనా ఆన్‌లైన్ చెల్లింపులు చేసినట్లు తేలింది. సగటున ఒక వినియోగదారుడు రోజుకు నాలుగు లావాదేవీలు జరిపారు. అమెరికాలో 2018 నాటి వివరాల మేరకు ఐదో వంతు మంది అమెరికన్లు ఒక్కసారి కూడా మొబైల్ చెల్లింపులు చేయలేదు. పెట్టుబడిదారీ విధాన సమర్ధకులు చెప్పే అంశాలలో ప్రభుత్వ రంగం నవకల్పనలకు అనువైనది కాదు, ప్రయివేటువారే చేయగలరు అన్నది ఒకటి. బహుళ పార్టీల ప్రజాస్వామిక వ్యవస్థలున్న దేశాల్లోనే విశ్వవిద్యాలయాలు నవకల్పనల కేంద్రాలుగా ఉంటాయి అన్న భావనలను చైనా వమ్ము చేసింది. స్మార్ట్ సిటీ పేటెంట్లకు సంబంధించి కూడా చైనా ఎంతో ప్రగతి సాధించింది. అక్కడి మార్కెట్ విలువ లక్ష కోట్ల డాలర్లని అంచనా. ప్రపంచం లోని స్మార్ట్ సిటీ పేటెంట్లు ఎక్కువగా ఉన్న పది అగ్రశ్రేణి కంపెనీలలో చైనా ప్రభుత్వ రంగ సంస్థ 'స్టేట్ గ్రిడ్ కార్పొరేషన్' ప్రథమ స్థానంలో ఉంది. 2020 నవంబరు నాటికి ఉన్న సమాచారం ప్రకారం దీనికి 7,156 పేటెంట్లు ఉండగా రెండవ స్థానంలో ఉన్న దక్షిణ కొరియా ప్రయివేటు కంపెనీ శాంసంగ్‌కు 3,148 ఉన్నాయి. చైనా తరహా స్మార్ట్ సిటీ కాంట్రాక్టులను పలు దేశాల్లో చైనా కంపెనీలు దక్కించుకున్నాయి. దీని అర్థం శాస్త్ర, సాంకేతిక రంగాలలో అమెరికా, ఇతర ఐరోపా దేశాలను చైనా అధిగమించిందని కాదు. కొన్ని రంగాలలో అది వెనుకబడే ఉంది. 2018లో విద్యా మంత్రిత్వ శాఖ 35 కీలక మైన టెక్నాలజీలను స్థానికంగా తగినంత నాణ్యత లేదా తగు మొత్తంలో ఉత్పత్తి చేయలేకపోతున్నట్లు ఒక సమాచారంలో పేర్కొన్నది. వాటిలో హెవీ డ్యూటీ గ్యాస్ టర్బైన్లు, హై ప్రెషర్ పిస్టన్ పంప్స్, కొన్ని బేరింగ్స్‌కు అవసరమైన ఉక్కు, ఫొటోలిథోగ్రఫీ మెషిన్లు, కీలక పరిశ్రమల సాఫ్ట్‌వేర్ల వంటివి వాటిలో ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధానికి ముందు నుంచే అమెరికా సాంకేతిక దాడి మొదలెట్టింది. దానిలో భాగంగా 2016 తరువాత రెండు దేశాల సాంకేతిక రంగ పెట్టుబడులు 96 శాతం తగ్గాయి. అప్పటి నుంచి ఇతర వనరుల నుంచి వాటిని సేకరించేందుకు, స్వంతంగా అభివృద్ధి చేసుకొనేందుకు చైనా పూనుకుంది. కేవలం తమను కాపీ చేస్తోందని అమెరికా, తదితర దేశాలు అనుకుంటూ కూర్చుంటే వారు బావిలో కప్పల మాదిరి ఉన్నట్లే. టెలికాం రంగంలో 5 జి, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొన్ని రంగాలలో చైనా ముందున్నది. మరి దాన్ని ఎక్కడి నుంచి కాపీ చేసిందని చెబుతారు. చైనా, భారత్ రెండూ సంస్కరణలల్లో భాగంగా విదేశీ పెట్టుబడులు, కంపెనీలను ఆహ్వానించాయి. కానీ ఇవి రెండూ చైనా వైపే మొగ్గుచూపాయి. కరోనా కారణంగా సరఫరా వ్యవస్థలు దెబ్బతినటం, అమెరికాలో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో ఇటీవల చైనా నుంచి కంపెనీలు తరలిపోతున్నాయని ప్రచారం చేశారు. కొన్ని అమెరికన్ కంపెనీలు చైనా నుంచి తరలిపోవాలనే ఆలోచనలు చేసినప్పటికీ అవి స్వదేశానికి లేదా సరిహద్దులో ఉన్న మెక్సికో గురించి పరిశీలిస్తున్నాయి తప్ప మనల్ని అసలు పరిగణన లోకి తీసుకోవటం లేదు. విదేశాల నుంచి అమెరికా తిరిగి వచ్చిన కంపెనీలు, ఎఫ్‌డిఐ కారణంగా 2020లో కొత్తగా ఉత్పాదక రంగంలో 1,60, 649 మందికి ఉపాధి వచ్చినట్లు ఒక పరిశీలన వెల్లడించింది. 2022లో రెండు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అంచనా. గతంలో కోల్పోయిన ఉపాధితో పోల్చితే ఇది నామమాత్రం. అలా వచ్చిన కంపెనీల్లో 60 శాతం విదేశాల్లో వేతనాలను, వస్తువులను తమ దేశానికి తరలించాలంటే అయ్యే రవాణా ఖర్చులను ప్రధానంగా పోల్చుకున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా రవాణా ఓడల లభ్యత కూడా అనిశ్చితిలో పడుతుందని కూడా అంచనా వేస్తున్నారు. గతేడాది సెప్టెంబరులో ఆసియా నుంచి అమెరికా లోని పశ్చిమ తీరానికి ఒక 40 అడుగుల కంటైనర్‌లో సరకు రవాణాకు ఇరవై వేల డాలర్లు గరిష్టంగా పలికింది. ఈ ఏడాది జనవరి తొలివారంలో స్పాట్ రేటులో 14,487 డాలర్లుగా ఉంది. అవే వస్తువులను పక్కనే ఉన్న మెక్సికోలో తయారు చేస్తే సరకును బట్టి 1,600 నుంచి 1,800 డాలర్లకు ఒక ట్రక్కు వస్తుంది. పరిశ్రమలు తిరిగి వస్తే దేశ ఆర్థికరంగం లోకి రానున్న కొద్ది సంవత్సరాల్లో 443 బిలియన్ డాలర్లు వస్తాయని కూడా ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. తిరిగి రాదలుచుకున్న కంపెనీలను ఎక్కడ ఏర్పాటు చేయాలన్న సమస్యను కూడా ఎదుర్కొంటున్నాయి. కంపెనీలు వచ్చినా ఎందరికి ఉపాధి కల్పిస్తాయి అన్న ప్రశ్న కూడా ఎదురవుతోంది. ఆధునిక యంత్రాలు, రోబోలు, కంప్యూటర్లతో నడిచే ఫ్యాక్టరీలో కార్మికులు పరిమితంగా ఉంటారు. ప్రస్తుతం ఉన్న గోడౌన్లు, భవనాలను అమెజాన్ వంటి కంపెనీలు ప్రధాన పట్టణాలన్నింటా ఇప్పటికే తీసుకున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే వాటికి నిర్మాణ ఖర్చు, స్థలాల లభ్యత అంశాలు ముందుకు వస్తున్నాయి. అమెరికాకు పునరాగమన చర్చ ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడు పోలోమంటూ తిరిగి వచ్చే అవకాశాలు పరిమితమే అనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. చైనాలో చౌకగా దొరికే శ్రమశక్తి, మార్కెట్‌ను ఆక్రమించుకొనే లక్ష్యంతోనే ఐరాస, ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యత్వం ఇచ్చేందుకు అమెరికా అంగీకరించింది తప్ప మరొక మహత్తర లక్ష్యం లేదు. కానీ అనుకున్నదొకటీ, అయ్యింది ఒకటీ అన్నట్లుగా ఇప్పుడు అమెరికన్లు గుండెలు బాదుకుంటున్నారు. చైనాను దారికి తెచ్చేందుకు వేసిన ఎత్తులూ, జిత్తులు, బెదిరింపులు, బుజ్జగింపులు ఏవీ మొత్తం మీద పని చేయటం లేదు. దెబ్బకు దెబ్బ తీస్తున్నప్పటికీ చైనా నుంచి అమెరికా దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. కారణం చైనా మీద ప్రేమ దోమా కాదు. ఇప్పటికీ ముందే చెప్పుకున్న రవాణా ఖర్చు ఉన్నప్పటికీ అక్కడి నుంచి సరకులను దిగుమతి చేసుకుంటే అమెరికన్లకు 30-35 శాతం ఉత్పత్తి ఖర్చు కలసి వస్తోంది. గతంతో పోలిస్తే అమెరికా నుంచి వస్తున్న వస్తువులపై ఆంక్షలేమీ పెట్టకపోయినా, స్వంతంగా రూపొందించుకున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చైనా నానాటికీ స్వయం సమృద్ధం అవుతున్న కారణంగా హైటెక్ ఉత్పత్తుల దిగుమతులు తగ్గి అమెరికా వాణిజ్య లోటు పెరుగుతూనే ఉంది. ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులలో నాలుగో వంతు నిలిపివేస్తే అమెరికాకు ప్రారంభంలో 35 శాతం ఖర్చు పెరుగుతుందని అంచనా. విధిస్తున్న షరతులకు బదులు స్థానిక కొనుగోళ్లను ప్రోత్సహించాలని స్థానిక కంపెనీలు కోరుతున్నాయి. కొందరైతే చైనా కంపెనీలనే తమ గడ్డ మీదకు ఆహ్వానిస్తే సరఫరా సమస్యలు తలెత్తవని చెబుతున్నారు. ఆ మేరకు ఫుయావో గ్లాస్ అనే చైనా కంపెనీ అమెరికాలో ఉత్పత్తి చేస్తోంది. అదే విధంగా ఎక్సకవేటర్ కంపెనీ కూడా పని చేస్తోంది. ఇది కొత్త పరిణామం. ఇతర దేశాలతో అమెరికా చేసే వాణిజ్యం వలన దానికి జీడీపీ విలువలో రెండు నుంచి ఎనిమిది శాతం వరకు లబ్ధి కలుగుతున్నది. అది అప్పనంగా వచ్చినట్లే కదా అని చూసుకున్నారు తప్ప దాని వలన తమ జనాలు కోల్పోయే ఉపాధిని అక్కడి పెట్టుబడిదారీ విధానం పట్టించుకోలేదు. ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా చేరినప్పటి నుంచి ఇరవై సంవత్సరాల్లో ... వాణిజ్య లోటు ఏర్పడడంతో పాటు 37 నుంచి 65 లక్షల ఉద్యోగాలు అమెరికాలో గల్లంతైనట్లు అంచనా. మన దేశంలో సంస్కరణల పేరుతో విదేశాలకు మార్కెట్ తెరిచిన తరువాత వారి షరతులను మన మీద రుద్దారు. వాటికి అనుగుణంగా మన ప్రభుత్వ రంగ సంస్థలను పథకం ప్రకారం నీరుగార్చారు. ఇప్పుడు తెగనమ్మేందుకు పూనుకున్నారు.

చైనాలో కూడా అదే చేయవచ్చని తప్పుడు అంచనా వేశారు. కానీ జరిగింది అది కాదు. అమెరికా, ఇతర దేశాలు తమ వస్తువులు, సంస్థలకు ఎంత మేరకు ప్రవేశం కల్పిస్తాయో ఆ మేరకే తానూ అనుమతించింది. తమ దగ్గరకు రావాలని కోరుకున్న కంపెనీలు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమతో పంచుకోవాలన్న షరతు విధించింది. విదేశీ కంపెనీల నుంచి ప్రభుత్వ కొనుగోళ్లకు అవకాశం ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలకు సబ్సిడీలను కొనసాగించింది. తమ దగ్గర నుంచి కొనుగోలు చేసిన విలువగల సరకులను దిగుమతి చేసుకున్న దేశాల నుంచి కొనాల్సిన అగత్యం తమకు లేదని స్పష్టం చేసింది.

## కాంతులీనని సంక్రాంతి

ఆశల దారుల్లో దౌడు తీయాల్సిన
బతుకు గుఱ్ఱం కకావికలంగా
కొయ్య గుఱ్ఱంలా ఆగిపోయింది!

అమ్ముడుపోని ఆశల ధాన్యం
కల్లంపైనే కడు దు:ఖాన్ని మోస్తూ
అచేతంగా రైతు దీనపాటను అందుకొంది

ఇంట ముంగిట గొబ్బెమ్మలు
గగుర్పాటు దృశ్యాల్ని
అలుముకొన్నాయి
రంగుల రంగవల్లులు
కళ తప్పి పండుగను మోస్తున్నాయి

కాడి లేని పల్లె కరి మబ్బులా
నిశ్శబ్దాన్ని పులుముకుంది
వచ్చే వసంత కాంతులు
సరికొత్త సంక్రాంతులై
మనిషి మనుగడకు
నవ కాంతులై నిలవాలి..!

## నైరాశ్య ఈశాన్యం

అక్కడ వీచిన విషగాలులకు
విస్మయం చెంది
లేత కుసుమాలు రాలిపోతున్నాయి
ఇక్కడ వీచిన అభిమాన గాలులకు
పులకించిన కప్పల చెరువులో
పద్మాలు వికసిస్తున్నాయి..

ఈశాన్యంలో వీస్తున్న వైషమ్యాలకు
నలువైపులా నైరాశ్యం అలుముకొని
ఆత్మవిశ్వాసపు కుంచె
భవిష్యత్తు కేన్వాసుపై
శూన్యచిత్రాన్ని గీస్తోంది

అల్లరి మూకల సౌజన్యంతో
అన్యాయం నేల విడిచి చేస్తున్న
వికృత విన్యాసాలకు
మానవత్వం విద్వేషాగ్ని చితిమంటల్లో
కాలి బూడిదౌతుంది



రాక్షసత్వం మెండుగా నిండు ప్రాణాల్ని
కుండలను పగులగొట్టినట్టు
గాల్లో కలిపేస్తుంటే,
బలహీనుల్ని బూటుకాలి కింద
నలిపేస్తోంది..

దాతృత్వాన్ని మాతృత్వంలా భావించి
నిరుపేదలకు సేవచేస్తుంటే
అనుమానపు వేళ్ళు ఆ వైపులేచి
పలు అవమానాలకు గురిచేస్తోంది

యావత్సంపదను స్వార్థపు యావతో
అడుగడుగునా దాచిపెట్టి
వారి అడుగులకు మడుగులొత్తితే
అందలమెక్కిస్తోంది..

అన్ని వేదికలపై అంగాంగ ప్రదర్శనను
హంగు ఆర్భాటాలతో హొయలొలికిస్తూ
అంగరంగ వైభవంగా చేస్తే
జేజేలు పలుకుతోంది..!

..వ

## పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసీడీఎస్ వారు పిల్లలని దత్తత తీసుకునే పద్ధతుల పైన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను చట్ట పరంగా దత్తత తీసుకోవడానికి వెసులుబాటు వివరాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో తిరుగుతూ పరిశీలించారు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆస్పత్రిలో సీసీ కెమెరాలు మరియు బయోమెట్రిక్ అటెండెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి లికెసిఆర్‌లి కిట్ మరియు ఇతర బెనిఫిట్స్ త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.వైద్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి, మంచి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం నడ్డివిరిచే దిశగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు

మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి :మధిర టిఆర్ఎస్ కార్యాలయంలో లో కేంద్ర ప్రభుత్వం రైతులు వ్యతిరేకంగా విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన టిఆర్ఎస్ మధిర మండలం పట్టణం కమిటీదేశ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే దిశగా, రైతాంగం నడ్డి విరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎరువుల ధరలు పెంపు నిర్ణయాన్ని మధిర మండల %ు% టౌన్ %ు=ూ% పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు..గురువారం నాడు మధిర %ు=ూ% పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని 2022 కల్లా రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతాంగం పై భారం మోపరని వారు మండిపడ్డారు.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని.వారికి వ్యవసాయ ఖర్చులను రెట్టింపు చేస్తున్నారని ఇలాంటి చర్యలు రైతాంగం సంక్షేమాన్ని దెబ్బ తీస్తాయని వారు ధ్వజమెత్తారు.. వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం అలానే కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు ఉండడం వల్ల వాటిని వెనుకకు తీసుకున్నారని గుర్తు చేశారు... వ్యవసాయ మోటార్లు కు కరెంట్ మీటర్లు బిగించి బిల్లులు వసూళ్లు చేయడం..%చీ=జు+జు% ని వ్యవసాయానికి అనుసంధానం చేయమంటే చేయకుండా కాలయాపన చేయడం ,విపరీతంగా ఎరువుల ధరలు పెంచడం, రైతుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకుండా కేంద్రం దుర్మార్గపు చర్యలకు పాల్పడడం వెనుక రైతులను దెబ్బతీసే కుట్ర దాగి ఉందన్నారు...గ్రామీణ వ్యవసాయ రంగాన్ని, అనుబంధ వృత్తుల ను నిర్వీర్యం చేసి గ్రామీణ ఆర్థిక రంగాన్ని చిన్నాభిన్నం చేసి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలు పన్నుతున్న బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో రైతులు, ప్రజలు ఇంటికి సాగనంపుతారన్నారు...ఈ సమావేశంలో మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, టౌన్ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు అప్పారావు, ఇక్బల్, నాయకులు మెడికొండ కిరణ్, జెవి రెడ్డి, గద్దల రాజా, టి. కృష్ణసూరి తదితరులు ఉన్నారు.

## హంగు ఆర్భాటం లేని ఎల్ ఎం ట్రస్ట్ చైర్మన్ స్నేహలత











వెల్గటూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్ ఎమ్ ట్రస్టు చైర్పర్సన్ స్నేహలత మామూలు మహిళ లాగా కూరగాయలను గురువారం రోజు ధర్మపురి మార్కెట్లో కొంటూ కనిపించారు. కూరగాయలు అమ్మే వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టసుఖాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. భర్తకు తగిన భార్య లాగా మంత్రి పదవి ఉన్నా లేకపోయినా రాజకీయంలో ఈశ్వర్ ఎంతో సాదాసీదాగా ఉంటారో సతీమణి స్నేహలత కూడా అంతే సింపుల్ గా కూరగాయలు కొనడం నిదర్శనమని కూరగాయలు అమ్మే వారు మాట్లాడుకున్నారు. ఒక వైపు ఎల్.ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎందరో నిరుపేదల ఆడపడుచుల పెళ్లిళ్లకు తోడుగా, పేదింటి విద్యార్థులకు అండగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్నేహలత రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రతినిత్యం దైవారాధన చేస్తూ తన ప్రజల బాగు కోరే గొప్ప మహిళ అనే అక్కడ చూసినవారు అనుకున్నారు.

# వైకుంఠ ఏకాదశి విశిష్టత ఏమిటి ?

వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : మార్గశిర మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని సర్వేకాదశి/ వైకుంఠ ఏకాదశి/ ముక్కోటి ఏకాదశి అంటారు. ఈసారి గురువారం (జనవరి 13) ఏకాదశి వచ్చింది. ఆ రోజంతా ఉ ంటుంది. అశ్వనీ నక్షత్రమని పంచాంగకర్త చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలిపారు. పుణ్యతిథి కావడం వల్ల దీన్ని మోక్షద ఏకాదశిగా పిలుస్తారు. ఇది సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించడానికి ముందు వచ్చే ఏకాదశి. చింతామణి వలే సమస్త కోర్కెలు తీర్చే, పాపాలను హరించి మోక్షాన్ని ప్రసాదించే రోజు కావడంతో దీన్ని మోక్షద ఏకాదశి అని కూడా అంటారు. మహా విష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది (ముక్కోటి) దేవతలతో కలిసి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తారు గనక దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చినట్టు అష్టాదశ పురాణాలు పేర్కొంటున్నాయి.

**ఆ రోజు ఏం చేయాలి?**

వైకుంఠ ఏకాదశి రోజున ప్రతిఒక్కరూ బ్రాహ్మి ముహూర్తంలో లేచి స్నానాదులు పూర్తిచేసుకోవాలి. భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలు దర్శించాలి. ముఖ్యంగా మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే ఆయన అనుగ్రహంతో పాటు శుభాలు కలుగుతాయి. ఈరోజు విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుంది. ఈరోజు ఉపవాసం ఉండి ఎవరైతే మహా విష్ణువును ఆరాధిస్తారో.. ఉత్తరద్వార దర్శనం చేసుకొని విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో వారికి దైవ అనుగ్రహం కలిగి మోక్షానికి మార్గం ఏర్పడుతుంది.

లి మార్గశిర శుక్లపక్ష ఏకాదశి రోజున ఉపవాసం ఆచరించి దామోదర సహిత తులసీ మాతను కల్పోక్త ప్రకారంగా పూజించాలి. ఏకాదశి అంతరార్థం ఏమిటంటే.. ఏకాదశి అనగా 11. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనసు కలిపి మొత్తం 11 అని. వీటి పై నియంత్రణ కలిగి ఉండి వ్రతదీక్ష కొనసాగించడమే ఏకాదశి అంతరార్థం. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం, శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.







వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, డాక్టర్ సబితా ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి దంపతులు భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు రెండు లక్షల బీమా

### ధరూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్ల రఘువీరా రెడ్డి



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండు లక్షల బీమా వర్తించుటకు వయసు పరిమితి లేదని ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరా రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నాగసముందర్ గ్రామంలో బూత్ నెంబర్-194లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమం అని ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని అన్నారు.కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రక్రియ అనేది ప్రజలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్యక్రమమని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.జిల్లాలోనే ధారూర్ మండలాన్ని సభ్యత్వ నమోదు ప్రక్రియలో అగ్రగామిగా ఉంచడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండలంలో బలంగా ఉందని ఇక్కడ 10 వేలకుపైగా సభ్యత్వాలు చేసి మీ సత్తా చాటాలని ఆయన అన్నారు.10 వేలకుపైగా సభ్యత్వాలు నమోదు చేస్తే రాహుల్ గాంధీని కలిసే అవకాశాన్ని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ మండల బాధ్యులను కలిసే అవకాశాన్ని కల్పిస్తారని ఆయన తెలిపారు.జనవరి 26తో గడువు ముగియనుంది కావున మరింత వేగం పెంచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లోఉత్తరద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు పలువురు ప్రముఖులు



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తరద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు నిర్వాహకులు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేయు భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేసినట్లు వారు తెలియజేశారు దాతల సహకారంతో ప్రసాదం అదేవిధంగా లైటింగ్ అన్ని



సౌకర్యాలు మెరుగుపరుస్తూ భక్తుల సహకారంతో ఉత్తర ద్వార దర్శనం చేసినట్లు వారు తెలిపారు అనంతరం భక్తులు ఈ కార్యక్రమం భద్రాద్రి రాముల వారి దర్శనం చేసుకున్న ఆనందంగా. భక్తులు కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారుఅనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో దెందుకూరూ శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయం లో ముక్కోటిఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తరద్వార దర్శనం , అభిషేకం , ముక్కోటి ఏకాదశి పర్వదినాన మధిర రామాలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు ఆలయం కమిటీ వంటి వారు తీర్థప్రసాదాలు అందించారు మధిర లో అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు అనంతరం పట్టణంలోశ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం వర్తక సంఘం మధిర లో ఈ రోజు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు శ్రీ మాన్ కపిలవాయి జగన్మోహన్ రావు దంపతులు మరియు రాజు, కృష్ణ దంపతులు ఈరోజు ఉదయం ఏడు గంటల కె స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు జరిపించారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘ దేవాలయ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, సామీ సతీష్ మరియు కమిటీ బృందం తదితరులు అదేవిధంగా పట్టణంలో గురువారం కావటంతో సాయిబాబా దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో సాయి కృపకు పాత్రులయ్యారు బంజారా కాలనీలో పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి ఉత్తర ద్వారా దర్శనమిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు నుంచి స్వామి కృపకు పాత్రులు అయ్యారని అర్చకులు తెలిపారు మధిర మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో దేవాలయాల్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులయ్యారు.

## పోటీలు మహిళల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి



ఎర్రుపాలెం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని క్రీడా పోటీలు మహిళల మధ్య ఐక్యతకు దోహదం చేస్తాయని జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో బుధవారం నాడు డివైఎఫ్ఐ, ఐద్వా, సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలతో ఉత్సాహ భరితంగా ముగ్గుల పోటీలను మహిళా నాయకురాలు పెసర మల్లి ఇమెయిలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గెలుపోటములను సమానంగా పంచుకోవాలని అన్నారు. ముగ్గుల పోటీలకు జడ్జిగా వాసిరెడ్డి రమాదేవి వ్యవహరించారు. ముగ్గుల పోటీలకు బహుమతులను కోకో కోలా కంపెనీ వారు స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి నాగమణి, రెండో బహుమతి మీనాక్షి, మూడో బహుమతి దీపిక, గెలుపొందారు. ముగ్గుల లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను గ్రామ పంచాయతీ సర్పంచ్ మూల్పూరి స్వప్న, కోకో కోలా కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, డీలర్ మేడ భాను ప్రతాప్, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, చేరుకుమల్లి కుమారి, గద్దల మహేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం

మధిర జనవరి 12 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగామాట్లాడుతూరైతుల పిల్లలు విద్యార్థులు కాదా.వారివి రైతు కుటుంబాలు కావారైతు బంధు అనేది వ్యవసాయ అనుబంధం దాని మీద విద్యార్థులకు ఉన్న అవగాహన కూడా మీకు లేదురైతు బంధు తో గ్రామాల్లో రైతు కుటుంబాలు సంతోషంగా వేడుకలు చేసుకుంటున్నారు8 విడతల్లో రూ.50 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో జమ అవుతున్న సందర్భంగా జరిగే సంబరాల పై విమర్శలు రైతలను అవమానించడమేమీరు కూడా రైతు బంధు సంబరాల్లో పాల్గొనండి.. కనీస అవగాహన వస్తుంది%ఖ%75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో రైతు గురించి ఏనాడు ఆలోచన చేయని కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతాంగానికి పెద్దపీట వేసి వారికి పెట్టుబడి సహాయం అందిస్తూ మరో పక్క రైతు బీమా అలానే ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రైతు బంధు సంబురాలు మీద ఆరోపణలు, విమర్శలు చేయడం మధిర కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకమే అని %ు=ూ% మధిర టౌన్ %ు% మండల కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు...8 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.50 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి సహాయం గా అందించిన సందర్భంగా జరుగుతున్న రైతు బంధు సంబురాలు పై విమర్శలు అంటే రైతలను అవమానించడమే అని వారు పేర్కొన్నారు... రైతు బంధు అనేది వ్యవసాయ అనుబంధం అని గ్రామ ప్రాంతాల్లో రైతు కుటుంబాల పిల్లలు ఎక్కువగా ఉంటారు వారికి వ్యవసాయ రంగం పై అవగాహన పెంచేందుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యాచరచన , చిత్రలేఖన కార్యక్రమాల్లో వాళ్ళను భాగస్వాములను చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం వారి ఉనికిని కాపాడుకునేందుకు అనవసర ఆరోపణలు చేసస్తా కాలం గడుపుకుంటున్నారని తెలిపారు...మండలం లో రైతు బంధు డబ్బులు ఎక్కువ గా తీసుకునే మీరే రైతు బంధు ఎవరి కోసమో చెప్పాలని డిమాండ్ చేశారు అది %ు=ూ% నాయకులకు కాదని రాష్ట్ర రైతులు అందరి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు పడుతున్నాయని తెలిపారు... రైతు బంధు డబ్బులు తీసుకుంటూనే రైతు బంధు పై విమర్శలు చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు.. రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందించే సంక్షేమ పథకాల తో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని...ప్రతి గ్రామంలో జరిగే రైతు బంధు సంబురాలు తో సంక్రాంతి ముందే వచ్చినట్లుగా గ్రామాల్లో పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు...ఈ కార్యక్రమంలో %ు=ూ% మండల %ు% టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, జిల్లా నాయకులు మొండితోక జయాకర్, మొండెం వెంకయ్య, కొఠారి రాఘవరావు, కూన నరేందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ ఇక్బాల్, ఆళ్ల నాగబాబు, యూత్ అధ్యక్షులు బాహాటం శ్రీనివాస్ రాజు, అబ్బూరి రామన్, గద్దల రాజా తదితరులు ఉన్నారు.

## అడిషనల్ పీడీ శివాజీపై చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ కోల జమున



సారంగాపూర్, జనవరి 13 (ప్రజా పాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కోల జమున అనుమతి లేకుండ మండల పరిషత్ కార్యాలయంలో సారంగాపూర్ స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ ప్రాజెక్ట డైరెక్టర్ శివాజీ సమావేశం నిర్వహించడంతో ఎంపీపీ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఇంతకు ముందు కూడ ఎంపీపీకి తెలియకుండనే శివాజీ సమావేశం నిర్వహించారని ఎంపిడిఓ ఆఫీసులో పని చేస్తున్న ఆఫీసర్ పైన విచారణ జరపడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఈ అధికారిపై స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ రవి దృష్టికి తీసుకెల్లుతానని ఈయనపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు.

## పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్సై సతీష్ కుమార్




మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి :మధిర పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. టౌఎస్ఐ సోమ సతీష్ కుమార్ ఈ సందర్భంగ్గా మాట్లాడుతూ ఈసంక్రాంతి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాము. పేకాట,కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.కావున మధిర మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని కోరుచున్నాము.

## నేవీలో ఆఫీసర్ గా ఎంపికైన వొడ్నాల రవిచంద్ర ను సన్మా నించిన తసిల్దార్ స్వర్ణ



కొడిమ్యాల, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి ): జగిత్యాల జిల్లాకొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వొడ్నాల రవిచంద్ర ఇండియన్ నేవీలో ఆఫీసర్ గా ఎంపికైన సందర్భంగా వివేకానంద సేవా సమితి నిర్వాహకులు వివేకానంద విగ్రహం వద్ద శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల తాసిల్దార్ స్వర్ణ, డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ,వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు కంచర్ల గంగాచారి, కార్యవర్గ సభ్యులు,భూస గంగాధర్,మంచాల శ్రీనివాస్, నాంపెల్లి రాంచంద్రం, ఏనుగు ఆదిరెడ్డి, బొమ్మ సురేష్, చెన్న దేవేందర్, అరేటి వెంకటేశ్వర్లు, హరికృష్ణ ప్రసాద్, కొత్త శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు యువకులు మత్తుపానీయాలు వీడి క్రీడలు వైపు మొగ్గు చూపాలి అంటూ ఆయన తెలిపారు. ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వినోద మూర్తి,నోముల%ఉ%లింగం పల్లి ఎంపిటిసి జయ నందం,ఐలయ్య, లక్ష్మణ్ జి, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, యాదగిరి, శివ గౌడ్, నవీన్, శ్రీను,లింగం మరియు లింగం పల్లి గ్రామ క్రికెట్ క్రీడాకారులు,గ్రామ పెద్దలు, ఎమ్మెన్నార్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాగేశ్వరరావు కుటుంబానికి టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పరామర్శ



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధిమధిర నియోజకవర్గం ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామ వాస్తవ్యులు టిడిపి సీనియర్ నాయకులు స్వర్గీయ శ్రీ కొడాలి నాగేశ్వరరావు నేటి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారిచిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముదిగొండ మండల టిడిపీ అధ్యక్షులు కనపర్తి వీరయ్య చిరుమర్రి గ్రామశాఖ టిడిపి అధ్యక్షులు మండేపూడి నరసింహారావు సొసైటీ డైరెక్టర్ శంకర్ రావు గోపి సమాదానం శ్రీనివాసరావు తదితరులు నావేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీకి ఎదురొచ్చిన ఒడు దొడుకులు తాత్మలికమే అని వాటిని అధికమించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంలో రామనాథం మాట్లాడుతూ అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసిన తెలుగుదేశం బృందం సంతాపాన్ని ప్రకటించినది.

## మండల కాంగ్రెస్ నాయకులు చింతమాల మృతి పట్ల శ్రద్ధాంజలి



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధిమండలం నిదాన పురం గ్రామంనిన్నరాత్రి 8 గంటల సమయంలో మధిరమార్కెట్ మాజీ డైరెక్టర్ . కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిదానపురం గ్రామవాసి లిచింతమాల శ్రీనివాసరావు చనిపోయారని తెలియజేయుటకు చింతిస్తున్నాములి చింతమాల శ్రీను అంత్యక్రియలు వారి స్వగ్రామం నందు అనగా గురువారం జరుగును. చింత మాల శ్రీను చనిపోవడం కాంగ్రెస్ పార్టీ కి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా మాజీ సొసైటీ చైర్మన్ రంగా అప్పారావు మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మాజీ మార్కెట్ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దా రా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్ సేవాదళ్ మండల అధ్యక్షులు ఆదూరు శ్రీనివాస్ మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి %హ్% సెల్ అధ్యక్షులు తేజావత్ బాలునాయక్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు పారుపల్లి విజయ్ కుమార్ పులి బండ్ల చిట్టిబాబు ఎస్ కె జాంగిర్ కోరం పల్లి చంటి ఎస్ కే బాజీ సూర్యదేవర కోటేశ్వర రావు బోడేపూడి గోపీనాథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిర్యాల శేషగిరిరావు తదితరులు సంతాపం తెలియజేసినారు.

## స్వామి అయ్యప్ప దేవాలయంలో నేడు సాయంత్రం మకరజ్యోతి దర్శనం



మధిరజనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో నడకదారిలో వేచి ఉన్న స్వామి అయ్యప్ప దేవాలయంలో సంక్రాత్రి పండుగ సందర్భంగా అనేక ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చలవాది శ్రీనివాస్ ధర్మారావు పండగ సందర్భంగా కార్యక్రమాలు కార్యక్రమాలు వివరాలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి అయ్యప్ప దేవాలయాల్లో లో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ,మధిర నందు తెలుగు సంప్రదాయం ప్రకారం నేడు అనగా 14 జనవరి శుక్రవారం భోగి పర్వదిన సందర్భంగా ఉదయం 5:30 కు భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, నిత్య గణపతి హెూమము, శ్రీ స్వామి అయ్యప్ప వారికి ప్రత్యేక అభిషేకము నిర్వహించబడుచున్నది.సాయంత్రం ఆరు గంటల ముప్పై నిమిషములకు శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నకు ఆభరణములతో చేరుట తదుపరి జ్యోతి దర్శనము, ఆభరణములతో స్వామి దర్శనం . ఈ విశేషమైన పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. ,శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం . భక్తులు మాలధారులు అందరూ వచ్చి స్వామి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ వారు తెలిపారు స్వామి శరణం అయ్యప్ప శరణం

## కేంద్రంపై మండిపడ్డ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 13 ప్రజాపాలన ప్రతినిధి :గురువారము రోజున ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలపై కక్షసాగింపు చర్యలకు దిగుతున్న కేంద్రం ప్రభుత్వం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు ఎరువుల ధరలు భారీగా పెంచడం కక్షసాదింపే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన రైతులోకంపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు . అన్నదాతలపై కక్షగట్టిన బిజెపి ప్రభుత్వం ఎరువుల ధరలను భారీగా పెంచిందని దుయ్యబట్టారు . కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయనల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు రైతులు పోరాడరన్ని బిజెపి జీర్ణ%శీ%చుకోలేకపోతున్నదని అన్నారు . రైతులపై ఉగ్ర వాద ముద్ర వేయడానికి చేసిన ప్రయత్నాలు బేడిసికొట్టడంతో నల్లచట్టాలను తప్పక రద్దుచేయాల్సిన పరిస్థితి కేంద్రానికి దాపురించింద ని చెప్పారు . మూడు నల్లచట్టాలను రద్దుచేసుకున్న బిజెపి రైతులపై దొడ్డిదారిన నిలువు గోపిడీకి దిగిందని ధ్వజమెత్తారు . ఎరువుల ధరలను డబుల్ చేయడమే కాకుండా బావులు , బోర్ల వద్ద మోటార్లకు మీటర్లు , పెట్టమని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలను వేదిస్తున్నదని చెప్పారు . కేంద్రం -లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగం తిరోగమన దిశలో పోయే ప్రమాదమువ్వదని ఆయన ఆందోతన వ్యక్తం చేశారు . రైతులను వారిపొలాల్లోనే కూతలుగా మార్చి బిజెపి అనుబంధ కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయని , దీనిని గమనించి రైతాంగం మరో నవదీయ పోరాటానికి సమాయత్తం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నంమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ( సత్తు వెంకట రమణ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు .

## శ్రీవారి సేవలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్



జగిత్యాల, జనవరి 13 ( ప్రజాపాలన ప్రతినిధి): ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి సన్నిధిలో జగిత్యాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## బీరుపూరులో ఘనంగా రైతుబంధు విజయోత్సవ సంబరాలు...



బీరుపూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో రైతుబంధు సాంబరాలు ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పెట్టుబడి ఆర్థిక సహాయం జనవరి 10 వరకు రైతన్నల ఖాతాలో 50 వేల కోట్ల రూపాయలకు చేరడంతో గ్రామంలో విజయోత్సవాల సంబరాలు జరుపుకున్నారు. రైతులకు రైతుభిమా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు బీరుపూర్ టెంపుల్ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ చిర్నేని హరీష్ తెరాస అధ్యక్షుడు పూడూరి సుధాకర్ కృష్ణారావు రైతులు గ్రామస్తులు తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మొక్కలు...



బీరుపూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో ఘనంగా వైకుంఠ వైష్ణవ దేవాలయలలో ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు ఉత్తర ద్వారం గుండ శ్రీ మన్నారాయణుని దర్శనం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ లక్ష్మినరసింహ స్వామీ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ ఆలయ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు ఆలయ అధికారి రాజయ్య దేవాలయ ధర్మకర్తలు అర్చకులు సంతోష్ మధు సంతోష్ ప్రత్యేక పూజలు చేశారు.

## అవెన్యూ మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలి

**మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలని మేక వనం పల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి గ్రామ సిబ్బందికి సూచించారు గురువారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో అవెన్యూ మొక్కలకు నీరు పట్టే దృశ్యాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క పసిపాపల్లా పెంచి పోషించాలని హితవు పలికారు. ప్రతి మొక్కకు సాసర్ పిట్ ఏర్పాటుచేసి నీళ్లు పట్టాలని పేర్కొన్నారు. గొర్రెలు మేకలు తినకుండా సంరక్షణ పద్ధతులు పాటించాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామ కారోబార్ కుమ్మరి శ్రీనివాస్, డ్రైవర్ శేఖర్ ముదిరాజ్, గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## బాధ

తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచి, ఇంట్లో ఈ స్వేచ్ఛ ఉండేది కాదు. మాతో ఆడుకోవడానికే రానిచ్చేవారు కాదు. ఇప్పుడు ఆ స్వేచ్ఛ నేటి పిల్లలకు కరువవుతున్నది. తల్లిదండ్రులు, స్కూలు, సమాజం స్వేచ్ఛను అరికడుతున్నారు. దానికి క్రమశిక్షణ, భవిష్యత్తును గెలుచుకోవడం అని పేరు పెడుతున్నారు. మేము ఏ క్రమశిక్షణలో పెరిగినట్టనిపించదు. అమ్మ చెప్పిన పనులు, టీచర్లు చెప్పిన హోంవర్కు చేసింతర్వాత అంతా మా ఇష్టా రాజ్యం. చెట్ల మీద కోతికొమ్మచ్చి మొదలుకొని చెర్లలో ఈత కొట్టడం... గాలాలు పట్టుకొని చేపల వేటకని బయల్దేరడం... తోటల్లో రాలిపడిన కాయలు ఏరుకోవడం.. జిట్టి రేగిపళ్లు ముళ్లన్నీ గుచ్చుతున్నప్పటికీ సేకరించడం... సిగరెట్టు ఖాళీ పెట్టెలు సేకరించి వాటితో బుట్టలు అల్లడం ఆటలాడుకోవడం... ఇలా అంతా స్వేచ్ఛే... పేదరికంలో కూడా ఎంతో స్వేచ్ఛ... నిజానికి పేదరికంలోనే స్వేచ్ఛ ఎక్కువ వుంటుందేమోనని మధ్య తరగతికి ఎదిగిన వారి పిల్లలను చూస్తే అన్పిస్తుంది. వారికి బాల్యమే లేదని జాలి కలుగుతూ వుంటుంది.

నేనెవరు? నా కుటుంబం, పరిసరాలు, పరిస్థితులు ఏమిటి? నా కులవృత్తి చరిత్ర ఏమిటి? నా వంశ చరిత్ర ఏమిటి? బాల్యం అంటే ఏమిటి? మొదలైన ప్రశ్నలుంటాయని తెలియని వయస్సులో పదేళ్ల బాల్యం కష్టాలు, కన్నీళ్లు, బాల్యంలోని సహజమైన ఆట, పాటలతో, స్నేహాలతో సాగిపోయింది. మర్కజి బడిలో అయిదవ తరగతి ఫస్టుక్లాసులో పాసై 1960 జూన్‌లో పాత బస్టాండులోని మల్టీపర్పస్ హైస్కూల్లో ఆరవ తరగతిలో జాయిన్ అయ్యాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం ఇల్లందులో పాడు గ్రామం అచ్చమ్మ మృతిపట్ల టిడిపి పార్టీ తరపున శ్రద్ధాంజలి



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి శ్రీ వాసిరెడ్డి మాధవరావు మాతృమూర్తి శ్రీమతి వాసిరెడ్డి అచ్చమ్మమృతి వయసు93 చెందిన అచ్చమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుగు దేశం పార్టీ పెట్టిన నుంచి వారు కుటుంబ పార్టీ గా లోనే ఉంటూ పనిచేసేవారిని తెలిపారు,మధిర అర్బన్,రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు మార్నీడు పుల్లరావు తదితరులు దివంగత అచ్చమ్మగారిది రాజకీయ కుటుంబం వారి కుటుంబ సభ్యులు ఏడుగురు రాజకీయ సేవలందిస్తున్నారు నాయకులు వారందరిని పరామర్శించి ప్రగాఢ సంతాపం ప్రకటించి సానుభూతిని తెలియజేసారు.

### వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్



జగిత్యాల, జనవరి13 (ప్రజాపాలన ప్రతినిధి ): వైకుంఠ ఏకాదశి సందర్భంగా జగిత్యాల పట్టణ శ్రీ కోదండ రామాలయంలో వైకుంఠ ద్వార ప్రవేశం మరియు స్వామి వారికి మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణిప్రవీణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. వారి వెంట కౌన్సలర్ వొద్ది. శ్రీలతరాంమోహన్, ఆలయ చైర్మన్ భ్రమండబెరి. నరేష్ వారి కార్యవర్గం పాల్గొన్నారు.

## సిర్గాపూర్ మండల క్రికెట్ టీం కు ప్రథమ బహుమతి



హైదరాబాద్ 12 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: ప్రథమ బహుమతి పొందిన సిర్గాపూర్ మండల క్రికెట్ టీం. శుభాకాంక్షలు అందజేసిన పలువురు క్రికెట్ క్రీడాభిమానులు. సంగారెడ్డి జిల్లా రేగోడ్ మండల ఆర్.ఇటిక్యాల గ్రామ వాస్తవ్యులు కీ.శే. సంగం అనిల్ పటేల్ స్మార కార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. చివరి క్రికెట్ మ్యాచ్ లో లింగంపల్లి జట్టు పై సిర్గాపూర్ మండల జట్టు విజయం సాధించింది. ప్రథమ బహుమతి గా పదిహేడు వేల రూపాయల నగదును నిర్వాహకులు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం జరిగిన క్రికెట్ టోర్నీలో మొదటి విజేతగా సిర్గాపూర్ మండల టీం నిలిచినది. మొదటి విజేతగా నిలిచిన సిర్గాపూర్ క్రికెట్ టీం జట్టు కేప్టెన్ అంబదాస్ కు నగదు బహుమతిగా నిర్వాహకులు పదిహేడు వేల రూపాయలను ట్రోఫీని అందించి అభినందించారు. క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన సిర్గాపూర్ గ్రామ క్రికెట్ టీం క్రీడాకారులకు పలువురు క్రీడాభిమానులు, మండల ప్రజలు మరియు స్నేహితులు శుభాభినందనలు తెలియజేశారు. దీనిలో భాగంగా సిర్గాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు మరియు టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్ తదితరులు సిర్గాపూర్ క్రికెట్ టీంను అభినందించారు. అంతేకాకుండా క్రికెట్ మ్యాచ్ లో అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టు గెలుపు దిశగా రాణించడానికి తోడ్పడిన సిర్గాపూర్ మండల వాస్తవ్యుడు క్రికెట్ క్రీడాకారుడు సంతుకు ప్రోత్సాహక బహుమతి గా కొంత నగదును సిర్గాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు అందజేశారు. గ్రామ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్ ప్రవీణ్ , పండరి నగేష్, శుభం సాయి, విఠల్, వంశీ పైడిపల్లి గ్రామ యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా పరిరక్షణ ఉద్యమానికి సిద్ధం కావాలి



మంచిర్యాల బ్యూరో, జనవరి 13, ప్రజాపాలన :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని విద్యావంతులు, మేధావులు విద్యా పరిరక్షణ ఉద్యమానికి సిద్ధం కావాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణు వర్ధన్ రావు కోరారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ముందుకు జరిపి పాఠశాలలు మూసివేయడం జరుగుతుందని ,, గత వారం రోజుల గా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో వస్తున్న వార్తలు ఇటు తల్లితండ్రులని అటు విద్యార్థులను, ఉపాధ్యాయులని సైతం భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే గనుక అలాంటి నిర్ణయమే తీసుకుంటే విద్యార్థులకు తీవ్రంగా విద్యా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలలో రోజుకు లక్షల కేసులు నమోదవుతున్న ఇంతవరకూ పాఠశాలలు మూసివేయలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మనకంటే ఎక్కువ కేసులు నమోదు అవుతున్నా ఇంతవరకు పాఠశాలలు మూసివేయ లేదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎలాంటి విపత్తు ఎదురైనా ముందుగా పాఠశాలలు మూసివేస్తారని విమర్శించారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను పెంచాలని, మానవ వనరులు పెరగాలంటే విద్యాభివృద్ధి జరగాలని, విద్య అనేది నిరంతర ప్రక్రియలా కొనసాగాలని ఆయన అన్నారు.

## రొట్టె మీద కారం పెట్టినోన్ని సచ్చిందాక మరువొద్దు

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : సీఎం కేసీఆర్ రాజకీయ విభేదం లేకుండా అన్ని వర్గాలకు అన్ని పార్టీల వ్యక్తులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని అందజేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో ఏదో ఒకటి ప్రతిపక్షాలు లబ్ధిపొందుతున్న సందర్భంగా రొట్టె మీద కారం పెట్టినోన్ని సచ్చిందాక మరువవద్దని చమత్కరించారు. బుధవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుబంధు వారోత్సవాలను టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బంగారు మైసమ్మ దేవాలయం నుండి నవాబ్ పేట్ మండల కేంద్రం వరకు ట్రాక్టర్లు ఎడ్ల బండ్లు ఊరేగింపుతో రైతుబంధు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఒకప్పుడు వ్యవసాయమే దండగన్న వారు నేడు వ్యవసాయ పురోగతిని చూసి కుళ్ళు కుంటున్నారని విమర్శించారు. వెనకటికి కొలువు ఉంటేనే పిల్లను ఇచ్చేవారని, కానీ నేటి పరిస్థితుల్లో వ్యవసాయం చేసే వాడికే పిల్లను ఇవాళ్ళని అనుకుంటున్నారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలలో పథకాలలో ఏదో ఒక పథకం ప్రతిపక్షాల ఇళ్లకు చేరుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు సద్విమర్శలు చేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రావుగారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి, నవాబ్ పేట్ కోఆప్షన్ మెంబర్ గౌస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, ఎంపిఓ ప్రసన్న లక్ష్మి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథం తో రక్తదానం చేయాలి

### జిల్లా చైల్డ్ లైన్ సమన్వయకర్త సత్యనారాయణ



మంచిర్యాల బ్యూరో, జనవరి 13, ప్రజాపాలన: రక్త దానం మరొకరికి ప్రాణదానం ఔతుందని , యువత మానవతా దృక్పథం తో రక్తదానం చేయాలని జిల్లా చైల్డ్ లైన్ సమన్వయకర్త సత్యనారాయణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ లోగల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు లో క్యాథలిక్ డయాసిస్ బిషప్ ప్రిన్స్ ఆంటోని ఆదేశాల మేరకు చర్చి ఫాదర్ లు, యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్నికి జిల్లా చైల్డ్ లైన్ సమన్వయకర్త సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరన మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు లో రక్త నిలువలు లేవు అని పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా తెలిసిందని అన్నారు. , రక్తము కొరత కారణంగా తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు మృత్యువు తో పోరాడుతునారు . అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లోని నిరుపేదలు గర్భిణీ స్త్రీలు, కిడ్నీ డయాలసిస్ పేషెంట్స్,రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్నారు . దీనిని దృష్టి లో ఉంచుకుని 20 మంది యువకులు రక్త దానం చేశారని తెలిపారు. త్వరలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తాము హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా లోని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి కరోనా నిబంధనలు పాటిస్తూ రక్తదాన శిబిరాలు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఫాదర్ ప్రిన్స్, హ్యూమన్ ప్రమోషన్ సొసైటీ డైరెక్టర్ జిజో, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ , చైల్డ్ లైన్ సిబ్బంది సుమలత, పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి

### యువ భారత్ చైర్మన్ - వైద్య ప్రవీణ్ కుమార్



స్వామివివేకానంద జన్మదిన సందర్భంగా దేశ యువజనోత్సవం ను పురస్కరించుకొని యువ భారత్ చైర్మన్ మరియు సభ్యులు స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం మరియు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోని తన ఆశయాలను కొనసాగించాలని యువత కు పిలునించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు యువత పెద్ద పీఠ వేయాలని అన్నారు. కేంద్రం రాష్ట్రమ్ లో యువతకు ప్రత్యేక శాఖ ను ఏర్పాటు చేయాలనీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో యువత అనేక సమస్యలు ఎదురుకుంటున్నారు. ఉద్యోగ , రాజ్యకీయ, వ్యాపార రంగాలలో అవకాశలు ఇవ్వాలని అన్నారు. యువత కు ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్ కేటాయిణించాలని డిమాండ్ జేశారు. లి కవితల ద్వారా ప్రేరణ కలిపించిన గొప్ప కవి తెలంగాణా కవిత మహాదు అలిశెట్టి ప్రభాకర్ జన్మదిన%శీ.a%వర్ధంతి సందర్భంగా తన ను స్మరించుకొని నివాళులు అర్పించడం జరిగింది. ప్రజా నాయకుడు కాంగ్రెస్ తెలంగాణా యోధుడు శ్రీ పీజేర్ గారి జయంతిని కూడా పురస్కరించుకొని పీజేర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకొని, తనను స్మరించుకొని నివాళులు అర్పించడం జరిగింది. యువత ప్రతి రంగాలలో వున్నా మహనీయులను స్ఫూర్తి గా తీసుకోని విజేతలుగా నిలువాలి పిలునిచ్చారు. ఈ కార్యక్రమం లో పటాస్ శ్రీకాంత్, సాయి యాదవ్ , బన్నీ ,కదిరి, మధు తదితరులు పాల్గొన్నారు.

## గుండి బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కాగజ్ నగర్ జనవరి12, ప్రజా పాలన ప్రతినిధి : కుంరంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని గుండి వంతెన(బ్రిడ్జి)ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మధ్యంతరం గా వంతెన నిలిచిపోయి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా తాత్కా లికంగా ఏర్పాటు చేసుకున్న వంతెన కూడా తెగిపోవడంతో ప్రజల సౌకర్యాల కోసం వెంటనే పూర్తి చేయాలని కోరారు.కలెక్టర్ వెంట డి.ఈ.కృష్ణ,ఏ.ఈ.రామ్ కిరణ్,గుండి ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

### పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్సై మేడా ప్రసాద్....




ఎర్రుపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ఈ సంక్రాంతి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణం లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటు న్నాము. పేకాట, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కావున ఎర్రుపాలెం మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని కోరుచున్నాము. మేడా ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎర్రుపాలెం.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి



ఇబ్రహీంపట్నం, జనవరి13( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, ఎర్దండి, ఇబ్రహీంపట్నం, వర్షకొండ కోమటి కొండాపూర్, డబ్బా, గ్రామాల్లో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయాల్లో వైకుంఠ ద్వారంలో తెల్లవారుజాము సుమారు నాలుగు గంటల నుండి భక్తులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరింగంటి దివాకర్ చార్యులు, మధుర అన్వేష్, చార్యులు లక్ష్మణాచార్యులు, రామాచార్యులు ,అయ్యప్ప స్వాములు మరియు గ్రామ భక్తులు పాల్గొన్నారు.



# వైరల్ అవుతున్న నాగార్జున నయాలుక్



ఈ మధ్య మన సీనియర్ హీరోలతో పాటు ఈ తరం స్టార్స్ కూడా వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తే ఆశ్చర్యపరుస్తున్నారు. ఒక సినిమా సెట్స్ పై వుండగానే వరుసగా సినిమాల్ని లైన్ లో పెట్టేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి నుంచి నేచురల్ స్టార్ వరకు ప్రతీ హీరో పరిస్థితి ఇలాగే వుంది. మరి కింగ్ నాగ్ మాత్రం ఊరికే వుంటారా... ఆయన కూడా స్పీడు పెంచేశారు. బంగార్రాజుతో జనవరి 14న ప్రేక్షకుల ముందుకొస్తున్న నాగార్జున మరో క్రేజీ చిత్రాన్ని ట్రాక్ లో పెట్టారు. బంగార్రాజు థియేటర్లలో సంక్రాంతికి సందడి చేయబోతుండటంతో నాగ్ తన తదుపరి చిత్రానికి రెడీ అయిపోయారు. కెరీర్లో తొలిసారి రాజు గారి గది -2 మూవీతో తొలి థ్రిల్లర్ లో నటించిన నాగార్జున తాజాగా ప్రవీణ్ సత్తారు డైరెక్షన్ లో ది ఘోస్ట్ పేరుతో ఓ మూవీ చేస్తున్నారు. అయితే ఇది హారర్ థ్రిల్లర్ మాత్రం కాదండోయ్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో కింగ్ నాగ్ కు జోడీగా సొనాల్ చౌహాన్ నటిస్తోంది. ముందు ఈ పాత్ర కోసం కాజల్ అగర్వాల్ ని అనుకున్నారు కానీ ఆమె ప్రెగ్నెంట్ కావడంతో అమలాపాల్ మెహ్రీన్ లు భారీగా డిమాండ్ చేయడంతో చివరికి సొనాల్ చౌహాన్ ని ఫైనల్ చేశారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పీ నార్త్ స్టార్ ఎంటర్ టైన్మెంట్ బ్యానర్స్ పై నారాయణ్ దాస్ నారంగ్ పుస్కూర్ రామ్మోహన్ రావు శరత్ మరార్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో నాగార్జున కత్తిపట్టుకుని క్లీన్ షేవ్ తో హత్యలు చేస్తూ కనిపిస్తాడు. కానీ ఇందుకు పూర్తి భిన్నంగా ఈ మూవీలో నాగార్జున సరికొత్త గెటప్ లో మునుపెన్నడూ చూడని సరికొత్త మేకోవర్ తో కనిపించబోతున్నారని తెలుస్తోంది. రిటైర్డ్ రా ఏజెంట్ గా నాగ్ నటిస్తున్న ఈ మూవీలో ఆయన పాత్ర ఇదేనంటూ గుబురు మీసాలు గడ్డంతో కనిపిస్తున్న నాగార్జున స్టిల్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఇది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే మేకర్స్ వెల్లడించే వరకు వేచి చూడాల్సిందే.

## రౌడీ బాయ్స్ ట్రైలర్ చాలా ఇంట్రస్టింగ్ గా అనిపిస్తుంది: రష్మీక మందన్న



ఆశిష్ హీరోగా పరిచయం అవుతూ, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా హర్ష కోనుగంటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం రౌడీ బాయ్స్. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు మరియు శిరీష్ లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం పై నటి రష్మీక పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా రౌడీ బాయ్స్ ట్రైలర్ చూసినట్లు తెలిపారు. చాలా ఇంట్రస్టింగ్ గా ఉందని అన్నారు. అంతేకాక సినిమా లో నటించిన హీరో హీరోయిన్ లకు, నిర్మాతలకు, దర్శకుడు కి, చిత్ర యూనిట్ కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా జనవరి 14 వ తేదీన విడుదల కానుంది.

# సీక్వెల్.. నేను రెడీ అంటున్న తమన్



నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందిన మూడవ చిత్రం అఖండ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అఖండ సూపర్ హిట్ లో సంగీత దర్శకుడు తమన్ పాత్ర కచ్చితంగా ఉందనడంలో సందేహం లేదు. తమన్ ఇచ్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది అంటూ విశ్లేషకులు మరియు సినీ ప్రేమికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్య మాస్ యాక్షన్ కు తమన్ మాస్ బీట్స్ తో యాక్షన్ సన్నివేశాలు పీక్స్ లో ఉన్నాయి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నందమూరి అభిమానులకు ఫుల్ మాస్ మసాలా మ్యూజిక్ ను ఇచ్చిన తమన్ కు మంచి ప్రశంసలు అఖండ ద్వారా దక్కాయి అనడంలో సందేహం లేదు. బాలకృష్ణ మరియు తమన్ కాంబినేషన్లో ముందు ముందు మరిన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల తమన్ మాట్లాడిన సందర్భంలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. బాలకృష్ణ మరియు బోయపాటి కాంబోలో మరో సినిమా కూడా త్వరలోనే రాబోతున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఆ మరో సినిమా అఖండ కు సీక్వెల్ గా రూపొందనుంది అని దర్శకుడు బోయపాటి శ్రీను ఇటీవలే పేర్కొన్నాడు. అఖండ కు కచ్చితంగా సీక్వెల్ అంటూ ఆయన చేసిన ప్రకటన ప్రస్తుతం సినీ వర్గాల వారికి మరియు నందమూరి అభిమానులకు సంతోషం కలిగిస్తుంది. సూపర్ హిట్ సినిమా సీక్వెల్ అంటే ప్రతి ఒక్కరికి కూడా కచ్చితంగా ఆసక్తి ఉంటుంది. అలాంటి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అయ్యేందుకు ఎవరికైనా ఆసక్తి ఉంటుంది. అందుకే సీక్వెల్ ప్రకటించిన వెంటనే నేను సిద్ధం అన్నట్లుగా తమన్ ప్రకటించాడు. బోయపాటి అఖండ సీక్వెల్ ను ప్రకటించడం... తమన్ నేను రెడీ అన్నట్లుగా ఒక మీమ్ పోస్టర్ సోషల్ మీడియాలో చేరింది. ఆ మీమ్ పోస్టర్ ను రీట్వీట్ చేసి తాను సిద్ధం అని అన్నట్లుగా బోయపాటికి మరియు బాలకృష్ణకు తమన్ ఒకే చెప్పకనే చెప్పాడు. ప్రస్తుతం బాలయ్య చేస్తున్న సినిమాల తర్వాత అఖండ సీక్వెల్ ను మొదలు పెట్టే అవకాశం ఉంది. బాలయ్య ఇప్పటికే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమాను మొదలు పెట్టాడు. ఆ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం లో మరో సినిమాను చేయాల్సి ఉంది. ఆ రెండు సినిమాల తర్వాత బోయపాటి దర్శకత్వంలో బాలయ్య సినిమా ఉంటుంది. ఈ గ్యాప్ లో అల్లు అర్జున్ తో బోయపాటి ఒక సినిమా చేయబోతున్నాడు. అంటే బాలయ్య అఖండ సీక్వెల్ ని మనం చూడాలంటే మరో మూడేళ్ళ అయినా వేచిచూడాల్సి ఉంటుందేమో. అఖండ సీక్వెల్ కు తమన్ మాస్ మోత వినాలంటే మూడేళ్లు వేచి చూడలన్నమాట.

# మహేష్ మేనల్లుడి కోసం చెర్రీ-రానా..!




సూపర్ స్టార్ కృష్ణ మనవడు .. మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా పరిచయం అవుతున్నాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ చిత్రం జనవరి 15న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నేటి సాయంత్రం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఈ వేడుకకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్ ని మరింత ప్రత్యేకంగా ఎలివేట్ చేసేందుకు మేకర్స్ బిగ్ ప్లానింగ్స్ సిద్ధం చేశారు. చరణ్ తో పాటు భల్లాల దేవ రానా దగ్గుబాటిని కూడా అతిథిగా ఆహ్వానించారట. అంతేకాకుండా ఈ గ్రాండ్ ఈవెంట్ కు మహేష్ సన్నిహితుడైన స్టార్ డైరెక్టర్ లు కొరటాల శివ.. అనిల్ రావిపూడి .. శివ నిర్వాణ కూడా ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ పార్క్ హయత్ లో రాత్రి 07:30 గంటల నుంచి ఈ భారీ ఈవెంట్ జరుగుతుంది. గల్లా అశోక్ మంత్రి గల్లా జయదేవ్ కుమారుడు అన్న సంగతి తెలిసిందే. ఈ సంక్రాంతి రిలీజ్ సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశుని మొక్కు తీర్చుకునేందుకు హీరో తన తండ్రి గారితో పాటు తిరుమలకు వెళ్లిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అమర రాజా మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్పై పద్మావతి గల్లా నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహించారు. దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ నటించిన రౌడీ బోయ్స్ తో పోటీపడుతూ హీరో బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. ఇద్దరు డెబ్యూ హీరోల నడుమ సంక్రాంతి పోటీ ఆసక్తికరంగా మారింది. విక్టరీ ఎవరిది? అన్నది తేలాల్సి ఉంటుంది.

# తమ్ముడు మీద ఉన్న ప్రేమను ఇలా చూపించిన మెగా హీరో



మెగా బ్రదర్స్ మేనల్లుళ్ళు అయినా వైష్ణవ తేజ్ మరియు సాయిధరమ్ తేజ్ లు హీరోలుగా ఇప్పటికే ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెలిసిందే. వీరిద్దరు కూడా మెగా అభిమానుల మన్ననలు అభిమానాన్ని దక్కించుకున్నారు. ఉప్పెన సినిమాతో హీరోగా పరిచయమై మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన హీరోగా వైష్ణవ్ తేజ్ పేరు దక్కించుకున్నాడు. రెండవ సినిమా కొండపొలం సినిమాతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న వైష్ణవ తేజ్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా అన్నయ్య సాయి ధరంతేజ్ సోషల్ మీడియా లో ఎమోషనల్ పోస్ట్ ని షేర్ చేశాడు. ఈ సందర్భంగా వైష్ణవ్ తేజ్ తన తమ్ముడు అయినందుకు లక్కీ అన్నట్లుగా సాయి ధరంతేజ్ పేర్కొన్నాడు. మై డియర్ విష్ణు బాబు అంటూ తన పోస్ట్ ని ప్రారంభించాడు. గత సంవత్సరం మన ఫ్యామిలీ కి ఒక అద్భుతమైన సక్సెస్ నీ ద్వారా దక్కింది. నీవు హీరోగా పరిచయం అవ్వడం మంచి విజయాన్ని దక్కించుకోవడం మా అందరికీ సంతోషాన్ని కలిగించింది. అయితే సంవత్సరం చివర్లో కలిగిన ఒక చిన్న విషాదం సమయంలో నీవు కుటుంబానికి అండగా నిలవడం ఆ సమయంలో నీవు చూపించిన బాధ్యత ప్రతి ఒక్కరిని మెప్పించింది. నేను హాస్పిటల్ లో ఉన్న సమయంలో నీవు చూపిన బాధ్యత ఎప్పటికీ మర్చిపోలేను. నీకు అన్నయ్య అయినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. నేను ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో నీ కళ్ళల్లో ఆనందం చూశాను అంటూ వైష్ణవి తేజ్ కు సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియ జేశాడు. ఇక వైష్ణవ్ తేజ్ మూడవ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. తమిళ అర్జున్ రెడ్డి దర్శకుడు గిరీశయ దర్శకత్వంలో ఆ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇక సాయి ధరంతేజ్ ఇప్పుడిప్పుడే యాక్సిడెంట్ నుండి బయట పడుకున్నాడు. అతి త్వరలోనే షూటింగ్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. మూడు సినిమాలను సాయి ధరంతేజ్ ఇప్పటికే లైన్ లో పెట్టాడు. అందుకు సంబంధించిన షూటింగ్ ఈ ఏడాదిలో ప్రారంభం అయ్యే అవకాశం ఉండగా.. ఇదే ఏడాది చివర్లో ఆ సినిమాల్లో ఒకటి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. తమ్ముడు పుట్టినరోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ చేసిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమ్ముడుతో అన్నకు ఉన్న ప్రేమను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య ఇలాగే ప్రేమ అనురాగం ఎప్పటికి ఉండాలని కోరుకుంటున్నాము అంటూ మెగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఒటిటిలో "లక్ష్య" సినిమాకి భారీ స్థాయి రెస్పాన్స్.!




యంగ్ అండ్ టాలెంటడ్ హీరో నాగ శౌర్య హీరోగా నటించిన లేటెస్ట్ సినిమాల్లో ఒకటైన ఇండియాస్ ఫస్ట్ ఆర్చరీ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామా "లక్ష్య". కేతిక శర్మ హీరోయిన్ గా సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించిన ఈ చిత్రం గత ఏడాది థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది కానీ అనుకున్న స్థాయి విజయాన్ని అయితే అందుకోలేలపోయింది. దీనితో పాటుగా మరో సినిమా వరుడు కావలెను కి కూడా అదే పరిస్థితి. కానీ అనూహ్యంగా ఈ రెండు సినిమాలు భారీ స్థాయి రెస్పాన్సు ని ఓటిటి లో రిలీజ్ అయ్యాక అందుకోవడం విశేషం. వరుడు కావలెను మూడు రోజులకి గాను 50 మిలియన్ వ్యూస్ మినిట్స్ అందుకోగా.. లేటెస్ట్ గా "ఆహా" లో రిలీజ్ అయ్యిన లక్ష్య చిత్రానికి ఏకంగా నాలుగు రోజుల్లో 100 మిలియన్ వ్యూ మినిట్స్ అందుకొని మరో భారీ రికార్డు అందుకుంది. దీనితో బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలు నాగ శౌర్య చిత్రాలు ఓటిటి లో సాలిడ్ హిట్ అయ్యాయని చెప్పాలి.

# తమిళ బ్లాక్‌బస్టర్ రీమేక్ లో మాస్ మహారాజా?

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం 'ఖిలాడి, రామారావు ఆన్ డ్యూటీ, ధమాకా, టైగర్ నాగేశ్వరరావు, రావణాసుర' చిత్రాల్లో నటిస్తున్నారు. వీటిలో 'ఖిలాడి, రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలు రిలీజ్ డేట్స్ లాక్ చేసుకున్నాయి. వీటితో పాటు మరికొన్ని చిత్రాలు ప్లానింగ్‌లో ఉన్నాయి. తాజాగా రవితేజ మరో ఇంట్రెస్టింగ్ మూవీలో నటిస్తున్నారంటూ వార్తలొస్తున్నాయి. అది కూడా ఓ తమిళ బ్లాక్ బస్టర్ రీమేక్. సినిమా పేరు 'మానాడు'. వెంకట్ ప్రభు దర్శకత్వంలో శింబు హీరోగా నటించిన ఈ సినిమా మొన్నీ మధ్యే థియేటర్స్ లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అయి.. అక్కడ కూడా మంచి ఆదరణ పొందింది. టైమ్ లూప్ కథాంశంతో ఆసక్తికరమైన మలుపులతో సాగే ఈ థ్రిల్లర్ మూవీ డబ్బింగ్ అండ్ రీమేక్ రైట్స్ ను సురేశ్ ప్రొడక్షన్స్ వారు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. నిజానికి 'మానాడు' చిత్రం హాట్ స్టార్ లోకి వచ్చినప్పుడు అందులో తెలుగు వెర్షన్ ను 'రివైండ్' పేరుతో అందుబాటులో ఉంచారు. అంతకు ముందే ఈ సినిమాను 'దిలూప్' పేరుతో డబ్బింగ్ వెర్షన్ ను థియేటర్స్ లో విడుదల చేయాలనుకున్నారు. కానీ అది వర్కవుట్ కాలేదు. ఆ సినిమానే ఇప్పుడు సురేశ్ ప్రొడక్షన్స్ వారు తెలుగులో రీమేక్ చేయనుండడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా బేసిక్ లైన్ ను రవితేజ తో డిస్కస్ చేశారట సురేశ్ బాబు. కథాంశం బాగా నచ్చి రవితేజ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అయితే తెలుగు వెర్షన్ కు వెంకట్ ప్రభునే దర్శకత్వం వహిస్తారా లేక వేరే దర్శకుడి చేతిలో పెడతారా అనే విషయంలో క్లారిటీ లేదు. మరి నిజంగానే 'మానాడు' చిత్రం రవితేజ హీరోగా తెరకెక్కుతుందో లేదో తెలియాలంటే.. కొద్దిరోజులు వెయిట్ చేయాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989